# ప్రజలకు అందుబాటులో ఉంటా..

**కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు, ఏప్రిల్, 12, ప్రభాతవార్త :** జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అమలు, స్పందన లో వచ్చే రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉదయం 10 గంటలకు జాయింట్ కలెక్టర్ గా నారపురెడ్డి మౌర్య బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) గా పనిచేసిన అనుభవం ఉండడం వల్ల జిల్లా లో ఉన్న సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు.. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా కూడా కొంత కాలం పని చేశానని, అనంతరం మెటర్నిటీ లీవ్ లో వెళ్ళడం జరిగిందన్నారు.. మే 12 వరకు సెలవు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కర్నూలు జాయింట్ కలెక్టర్ గా ఉత్తర్వులు ఇచ్చినందున విధులకు హాజరు కావడం జరిగిందన్నారు..జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అమలు, స్పందన లో వచ్చే రెవెన్యూ సమస్యలు, ఆర్



వో ఆర్ కేసులపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.. ప్రజలకు అందుబాటులో ఉంటానని, పిటిషనర్ లు తమ సమస్యలు తెలుపుకోవచ్చని ఆమె సూచించారు ..పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన జాయింట్ కలెక్టర్ కు డిఆర్వో నాగేశ్వర రావు, పలువురు జిల్లా అధికారులు పూల గుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు.

**రాజకీయంగా ఏ విధమైన ఒత్తిడి చేయలేదు – జేసీ**

కర్నూలు జాయింట్ కలెక్టర్ గా పోస్టింగ్ అంశంలో తాను రాజకీయ ఒత్తిడి చేసినట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త వాస్తవం కాదని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు..వాస్తవంగా తనకు మే 12 వరకు మెటర్నిటీ లీవ్ ఉందని, అయినా ప్రభుత్వం తిరుపతి మునిసిపల్ కమిషనర్ గా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల అక్కడకు వెళ్ళాలనుకున్నానని, అయితే మళ్లీ ప్రభుత్వం కర్నూలు జాయింట్ కలెక్టర్ గా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల సెలవు రద్దు చేసుకుని కర్నూలులో జాయిన్ అయ్యానని, ఐఎఎస్ అధికారి గా ప్రభుత్వం ఎక్కడకు ఉత్తర్వులు ఇచ్చినా వెళ్లాల్సిన బాధ్యత నాపై ఉంటుందని ఆమె వివరణ ఇచ్చారు..


# కర్నూలు | నంద్యాల వార్త

13 ఏప్రిల్ , 2023 | గురువారం | పేజీలు 4


## రంగనాథునికి పెరిగిన.. హుండీ ఆదాయం

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,12 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం తర్తూరు శ్రీ రంగ నాథస్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం బుధవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్, ఛీఫ్ పెస్టివల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. హుండీ లెక్కింపులో రూ12,74,578 లు ఆదాయం వచ్చింది. గత యేడాది కంటే ఈ యేడు ఆదాయం రూ.1,41,609 లు ఆదాయం పెరిగిందని ఇఓ వెంకటరమణ తెలిపారు. అదేవిధంగా దర్శనం టికెట్ల ద్వారా రూ.3,80,000లు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మద్దిలేటి రెడ్డి (నానిరెడ్డి), సర్పంచ్ నాగిరెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది, గ్రామ నాయకులు సుంకిరెడ్డి, ఆలయ పూజారి రఘువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్‌పై న్యూసెన్స్..!

- సైన్స్ పరీక్షకు రెండు జవాబు పత్రాలు..
- నేడు పదో తరగతి సైన్స్ పరీక్ష..విద్యార్థుల భవితకు పరీ(శి)క్ష..



**గత పది రోజులు క్రితం ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఇంత వరకు సజావుగానే కొనసాగుతునట్లు తెలుస్తోంది.. అంతేకాక ప్రతి ఏడాది జరుగుతున్నట్లు ఒక్కో సబ్జెక్టుకు రెండు పేపర్లు కాకుండా ఈ సారి ఒక సబ్జెక్టుకు ఒకే పేపర్ ప్రకారం పరీక్షలను నిర్వహిస్తున్నారు.. ఇంత వరకు బాగానే ఉంది.. అయితే అన్ని సబ్జెక్టులు ఒకే పాఠ్యాంశంగా ఉన్నాయి..దీనికి సంబంధించి ఒకే పశ్నపత్రం ఉన్నది..దీంతో విద్యార్థులు ఒకే సబ్జెక్టుకు ఒకే పేపర్ పరీక్షను రాసారు.. కానీ సైన్స్‌కు మాత్రం జీవశ్త్రాసం, భౌతికశ్త్రాసం అని రెండు పాఠ్యాంశాలు ఉండడంతో విద్యార్థులు ఎలా పరీక్షలు రాయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది... అయితే ఈ సైన్స్‌కు సంబందించి ఒకే పేపర్ ఉంటుందని విద్యాధికారులు చెప్పడంతో రెండు పాఠ్యాంశాలకు సంబందించి ఒకే పరీక్షలో ఎన్ని ప్రశ్నలుంటాయి.. ఏ సబ్జెక్టులో ఎన్ని సమాధానాలు రాయాలి అనే మీమాంసలో విద్యార్థులు పడిపోయారు.. దీంతో నేడు గురువారం జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో సైన్స్ పరీక్షకు రెండు జవాబు పత్రాలు ఉంటాయని విద్యాధికారులు తెలియజేసారు.. కాగా ఈ రెండు జవాబు పత్రాల్లో భౌతికశ్త్రాసం, జీవశ్త్రాసంకు కలిపి ఒకే ప్రశ్న పత్రం ఇవ్వనున్నట్లు తెలిసింది.. ఒకే పశ్నపత్రంతో రెండు జవాబు పత్రాలను ఇస్తుండడంతో ఈ సైన్స్ పరీక్ష తమ భవిష్యత్తుకు తీరని శిక్షగా మారుతుందని పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు..**

**కోసిగి,ప్రభాతవార్త :**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా విద్యాధికారులు తెలుపుతున్నారు.. ఇందులో భాగంగా ఈ నెల 13వ తేదిన జరుగుతున్న సైన్స్ పరీక్షకు సంబందించి ఫిజికల్ సైన్స్, బయోజికల్ సైన్స్‌కు కలిపి ఒకే ప్రశ్న పత్రం ఇవ్వనున్నట్లు అందుకు సంబందించి రెండు జవాబు పత్రాలను అందిస్తున్నట్లు తెలుపుతున్నారు..కాగా పార్ట్–ఏలో ఫిజికల్ సైన్స్ అంటే భౌతికశాస్త్రం ప్రశ్నలుంటాయని, అలాగే పార్ట్–బీలో బయోలాజికల్ సైన్స్ ప్రశ్నలుంటాయని తెలుపుతున్నారు..ఇక ఫిజికల్, బయోలాజికల్ సైన్స్‌లకు వేరువేరుగా 12 పేజీల జవాబు పత్రాలను అందించనున్నట్లు సమాచారం.. దీనికి సంబందించిన జవాబులు అదే జవాబు పత్రాల్లో రాయాల్సి ఉంటుందని సూచించారు.

•వివరాలు 2లో

# అమ్మా.. నేనేం పాపం చేశాను..!

**నన్ను అనాథగా వదిలేశావు.. ఓ శిశువు ఆత్మవేదన..**



**అమ్మ నేనేమి చేశాను పాపం నన్ను ఎందుకు అనాథగా వదిలేశావు తప్పా ఒప్పా నువ్వు చేసి నన్ను దిక్కులేనిదానిగా ఎందుకు చేస్తున్నావో.. అంటూ ఓ శిశువు ఆత్మవేదన నేటి సమాజంలో మాతృమూర్తులకు సిగ్గుచేటుగా మారిన దృశ్యం బేతంచెర్ల శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో బుధవారం తెల్లవారుజామున నవజాత శిశువును వదిలివెళ్లిన వైనానికి అద్దం పడుతోంది.**

**బేతంచెర్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్య ్యశాలకు మండలంలోని పలు గ్రామాల నుండి మహిళలు ప్రసవం కోసం వస్తుంటారు.ఎంతో మంది నేటి సమాజంలో సంతానంలేని దంపతులు మనోవేదనతో కుంగిపోతున్నారు.దీనికి తోడు ఆడపిల్లల శాతం పురుషుల శాతం కన్నా తక్కువ స్థాయికి పడిపోవడంతో రోజు రోజుకి ఆచారాలకు అడ్డుగా ఉన్న అంతరాలను కాదని వివాహాలు చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లోను శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల గేటు వద్ద ఒక ఆడ శిశువును నేల పై వదిలి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. వైద్య సిబ్బంది అటుగా రావడంతో నేల పై ఉన్న శిశువును గమనించి సంబంధిత వ్యక్తుల కోసం ఆరా తీసినా ఆచూకీ దొరకకాపోవడంతో శిశువును అక్కున చేర్చుకుని ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు.దీంతో ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ సూపర్‌వైజర్లు ప్రవళ్లిక,చంద్రమ్మలతో కలిసి వైద్యశా లకు చేరుకోవడం జరిగింది. అనంత రం వైద్యులు చరణ్, శ్రీనివాసులు, రవిలు శిశువును ఐసీడీఎస్ అధికారు లకు అప్పగించారు. సీడీపీవో ఉమా మహేశ్వరమ్మ కర్నూలులోని సీడ బ్ల్యూసీ వారికి శిశువును అప్పగించి నట్లు తెలిపారు. ఈ సంఘటన పై పోలీసులు సీసీ కెమెరాల ద్వారా పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తు లు మోటర్ సైకిల్ పై వచ్చి శిశు వును వదిలి వెళ్లినట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో జీఎంఎస్‌కే రాధా,వైద్యసిబ్బంది ఉన్నారు.



## సామాజిక సమానత్వానికి.. మానవ సేవకు ప్రతీక 'జకాత్'

- నమాజ్‌తో ఆత్మశుద్ధి..జకాత్‌తో ధనశుద్ధి..
- దివ్య ఖురాన్‌లో నమాజ్‌తో జకాత్ ఆదేశం..



**కోసిగి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** నమాజ్‌తో ఆత్మశుద్ధి..జకాత్‌తో ధనశుద్ధి చేసుకునే అవకాశం ముస్లీం సోదరులకు పవిత్ర మాసమైన కేవలం రంజాన్‌లో మాత్రమే ఉంటుందని ముస్లీం మత పెద్దలు, ఇమామ్‌లు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం వారు పాటిస్తున్న రంజాన్ ఉపవాసాల(రోజా)ల సందర్భంగా పేదవారికి అందజేసే 'జకాత్' గురించి వారు వివరించారు..పవిత్ర రంజాన్ మాసంలో నమాజ్ (ప్రార్థన) ఆత్మశుద్ధిని కలిగిస్తే నిర్ణీత దానం చేయడం(జకాత్) ధనశుద్ధిని చేకూర్చుస్తుంది. తమ ఆదాయ వనరుల్లో నిర్ణీత దానం చెల్లింపు (జకాత్) పరస్పర ప్రేమ, సహకార, స్వభావం, సామాజిక సమానత్వానికి దర్పణం..ఇస్లాం ధర్మంలో ఐదు అంశాలను స్త్రీ, పురుషులు తప్పని సరిగా పాటించాలి..అవి ఈమాన్(విశ్వాసం)కు పునాదులుగా ఇస్లాం పేర్కొంటుంది.. అందులో కలిమా చదవడం(లా ఇలాహో ఇల్లాల్లాహ్ మొహమ్మద్‌దూల్ రసూల్లాహ్) అనగా అల్లాహ్‌యే ఆరాధన దైవం మహా ప్రవక్త మొహమ్మద్ (సఅస) దైవ ప్రవక్త అని విశ్వసించడం, నిత్యం ఐదు సార్లు నమాజ్ చేయడం రంజాన్ నెలలో 30 రోజులు ఉపవాసం పాటించడం, జకాత్ (నిర్ణీత దానం), మక్కా దర్శనం తగిన స్తోమత కలిగిన వారికి నిర్ధేశితం..ఈ ఐదు అంశాలు తప్పనిసరిగా పాటించాలన్నదే ఖురాన్ ఉద్దేశ్యమని తెలుపుతున్నారు.. దివ్య ఖురాన్‌లో 20 చోట్ల నమాజ్‌తో జకాత్ ఆదేశం ఇవ్వడం జరిగింది.."అఖీ ముస్సలాతవాతు జకాత్" (నమాజ్ తప్పక చేయండి.. జకాత్ చెల్లించండి). నమాజ్ మాధవ సేవ.. జకాత్ మానవ సేవ. నమాజ్ వల్ల ఆత్మశుద్ధి కలిగితే జకాత్ వల్ల ధనశుద్ధి ప్రాప్తిస్తుంది.. జకాత్ పరస్పర సహకార గుణానికి ఆపదలో ఆదుకోవాలన్న సంకల్పానికి ఆదరణలేని పేద సమాజానికి నాంది పలుకుంది.. సమ సమాజానికి బీజం వేస్తుంది..

**జకాత్ చెల్లించేందుకు అర్హతలు:**
మేజరైన ముస్లీం మతిస్థిమితం కలిగి బానిస కాకుండా స్వతంత్రుడిగా ఉంటూ తన సొమ్ముపై సర్వాధికారాలు కలిగిన యజమాని అయి ఉండాలి. జకాత్ చెల్లించేందుకు షరియత్ చూపించిన పరిమాణం కలిగిన సామాగ్రి ఉండాలి..

**జకాత్ చెల్లింపు ఈ వస్తువులపై:**
స్వర్ణాభరణాలు వెండి, కరెన్సీ, ప్రైజ్‌బాండ్లు వ్యాపారానికి సంబందించిన వస్తువులు, యజమాని ఖర్చు లేకుండా ఉచితంగా మేత పొందే జంతువులు..

**జకాత్ చెల్లింపు ఎవరికి:**
ఏడున్నర తులాల బంగారం, 52.5 తులాల వెండి, వాటికి సమాన విలువ గల సామాగ్రి, నగదు, ధనం కలిగి ఉండని వారు పేదవారుగా లెక్కింపబడుతారు. అటువంటి వారికి మాత్రమే జకాత్ చెల్లించాలి. తల్లిదండ్రులు, కుమారులు, కుమార్తెలకు, భర్తకు భార్య, భార్యకు భర్త, అమ్మమ్మ నానమ్మ, తాతలు మనవలు మనవరాళ్లు, మసీదులు, మదరసాలు, అంత్యక్రియల ఖర్చులకు జకాత్ సొమ్ము చెల్లించరాదు.. మహా ప్రవక్త మొహమ్మద్(స.అ.స) వంశీయులు హజ్రత్ హాషీం( ప్రవక్త మొహమ్మద్(స.అ.స) ముత్తాత) వంశీయులు(సయ్యద్ వంశీయులు)కు జకాత్ చెల్లించరాదు. వారు ఎంతటి పేదలైనా జకాత్‌కు అర్హులు కారు..

**జకాత్ పరిమాణం:** ఒక వ్యక్తి అతని జీవన అవసరాలకు మించి 7.5 తులాల బంగారం, 52.5 తులాల వెండి, అదే విలువ గలిగిన ధనం, లేదా ప్రైజ్‌మనీ, వ్యాపార వస్తువులు కలిగి ఉన్నా లేదా అంతకు మించి సంపాదన కలిగి ఉన్న అందులో నుంచి రెండున్నర శాతం సొమ్ము జకాత్ కింద పేదవారికి ఇవ్వాలి. జీవన అవసరాలకు మించి పైన తెలియచేసిన ధనం ఏడాది నిల్వ ఉండాలి. రుణగ్రస్తుడై ఉండరాదు. బంగారం వస్తువులు నగల రూపంలో గానీ ఏ వస్తువు రూపంలో గానీ ఉన్నా వాటిపై జకాత్ చెల్లించాలి..భార్య వద్ద నగలు ఉండి ఆమె వాటిపై సర్వాధికారాలు కలిగి ఉంటే భార్య కూడా వాటిపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాలి. కుమారులు, కుమార్తెలు, మైనర్ అయి ఉండి వారి పేరు మీద బ్యాంకులో నగదు కానీ, ఇతర వస్తువులు ఉన్న వారు జకాత్ చెల్లించనవసరం లేదు. సొంత ఇల్లు కలిగి విక్రయించేందుకు కాకుండా బాడుగకు ఇచ్చి ఉంటే వాహనాలు బాడుగపై నడిపిస్తుంటే అవి లక్షల రూపాయిల విలువ గలిగినప్పటికి జకాత్ పరిధిలోకి రావు. అలాగే లక్షల రూపాయిలు విలువ కలిగిన ఫ్యాక్టరీ యంత్రాలు కలిగినా జకాత్ పరిధిలోకి రావు. ఎందుకంటే అవి సంపాదన మార్గాలు జీవన అవసరాలు తప్ప మిగులు ఆదాయం కింద లెక్కింపబడవు. ఇలా ఎన్నో నిబంధనలు జకాత్ కలిగి ఉంటుందని ముస్లీం పెద్దలు తెలియజేస్తున్నారు...ఈ జకాత్ అనేది రంజాన్ నెలలో తప్పని సరిగా అందించాల్సిన బాధ్యత.. ఉపవాసంతో ద్యానం చేసే ప్రతి ముస్లీం ఇది పాటించాలి...

# వైయస్సార్ ఈబిసి నేస్తం కింద రూ.12.04 కోట్లు జమ..

: జిల్లాలోని 8,028 మంది అగ్రవర్ణ పేద మహిళా లబ్ధిదారులు
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, ఏప్రిల్, 12, ప్రభాతవార్త :** వైయస్సార్ ఈబిసి నేస్తం కింద కర్నూలు జిల్లాలోని 8,028 మంది అగ్రవర్ణ పేద మహిళల లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.12.04 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి ఖివైయస్సార్ ఈబిసి నేస్తంఖి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,39,068 మంది అక్కచెల్లెమ్మలకు రెండవ విడత ఆర్థిక సహాయంగా అగ్రవర్ణ పేద మహిళల ఖాతాల్లోకి రూ.658.60కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగేశ్వరరావు, అధికారులు, లబ్ధిదార మహిళలు తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన ఓసీ వర్గాల పేద మహిళలకు కూడా మేలు చేయాలన్న దృఢ సంకల్పంతో వారికి జీవనోపాధితో పాటు ఆర్థిక సాధికారత కల్పించేందుకు గాను ఖివైఎస్సార్ ఈబీసీ నేస్తంఖి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా 45 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు ఉన్న అగ్రవర్ణాల్లోని పేద మహిళలకు ఏడాదికి 15 వేల ప్రకారం మూడు సంవత్సరాల వరకు 45 వేల రూపాయలను ప్రభుత్వం అందించనుందన్నారు. అందులో భాగంగా రెండవ విడత ఆర్థిక సహాయం ద్వారా జిల్లాలో 8,028 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయంగా రూ.12.04కోట్లు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందుకుగాను 45సం.ల నుండి 60 సం.ల మధ్య వయస్సు గల మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటు వారి కాళ్ళ మీద వారు నిలబడుతూ స్వయం ఉపాధి పొందాలనే లక్ష్యంతో వారికి అవసరమైన ఆర్థిక సాయాన్ని ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ మహిళ సాధికారతను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. వైయస్సార్ ఈబిసి నేస్తం రెండవ విడత ద్వారా 8,028 మందికి సంబంధించిన రూ.12.04 కోట్ల మెగా చెక్కుతో పాటు సంబంధిత ఉత్తర్వుల కాపీలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య చేతుల మీదగా అగ్రవర్ణ పేద మహిళ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, సాయినాథ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈబిసి నేస్తం పథకం కింద జిల్లాలో.. లబ్దిదారులకు రూ.22.19 కోట్ల జమ : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్తః** వైయస్ఆర్ ఈబిసి నేస్తం పథకం కింద జిల్లాలో 45 నుంచి 60 సంవత్సరాల వయస్సుగల అగ్రవర్ణాలకు చెందిన అక్కాచెల్లెమ్మలకు రెండవ విడత ఆర్థికసాయాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి జమచేసే వర్చువల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీతా అమృతరాజ్, బెస్త కార్పొరేషన్ డైరెక్టరు గిరిబోయిన చంద్రశేఖర్, బిసి కార్పొరేషన్ ఎఇఓ జాకీర్ వుశేన్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 14,794 మందికి రూ.22.19 కోట్లు వారి ఖాతాలో జమచేశామన్నారు. ఆర్థికంగా వెనకబడిన కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, బ్రహ్మణ, క్షత్రీయ, వేలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు అర్హులైన పేదలందరికి ఈపథకం ద్వారా ఆర్థికచేయూత ఇచ్చామన్నారు. జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3,196 మంది లబ్దిదారులకు రూ.4,79, 40,000లు బనగాన పల్లెలో 3,352 మందికి రూ.5,02,



80,000లు, నందికొట్కూరులో 1594 మందికి రూ.2,39,10, 000లు, నంద్యాల్లో 2836 మందికి రూ.4,25,40,000లు, శ్రీశైలంలో 1870 మందికి రూ.2,80,50, 000లు పంపిణి చేశామన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సాయాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళలకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటా

**: ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన జి. కృష్ణకాంత్**

**కర్నూలు, ఏప్రిల్, 12, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపె సత్వర చర్యలు తీసుకుంటానని కర్నూలు జిల్లా నూతన ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ తెలిపారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ఇల్లిగల్ యాక్టివిటిస్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.రాయలసీమ వాసిగా కర్నూలు జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు. మిడియా సహాకారం అందించాలన్నారు. జి. కృష్ణ కాంత్ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎస్పీకి పోలీసు అధికారులు, ఎఆర్ సిబ్బంది స్వాగతం పలికి గౌరవవందనం చేశారు. జిల్లా ఎస్పీ పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కృష్ణ కాంత్ స్వస్థలం అనంతరం పురం జిల్లా , గుత్తి మండలం, ఎస్ఎస్ పల్లె గ్రామం. పదొ తరగతి వరకు అనంతపురం జిల్లా గుత్తి జడ్పీ పాఠశాలలో , గుంతకల్లులోని శంకరానంద స్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ , అనంతపురం పట్టణంలోని సీఎంఐ కళాశాలలో బీఎస్సీ బయో టెక్నాలజీ , హర్యానాలోని నేషనల్ డైరీ రీసెర్చి ఇన్స్టిట్యూట్ లో ఎంఎస్సీ బయో టెక్నాలజీ పూర్తి చేశారు. సివిల్స్ రాసి 2017 బ్యాచ్ ఐపియస్ కు ఎంపికయి ఆంధ్ర క్యాడర్ కు రావడం జరిగింది. ఐపియస్ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత తూర్పు గోదావరి జిల్లాలో 9 నెలల పాటు చింతూరు ఏఎస్పీగా, అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం లో 1 సంవత్సరం పాటు ఒయస్డీ గా పని చేయడం జరిగింది. గోదావరి మావోయిస్టు ప్రాంతాలలో 2 సంవత్సరాలు పని చేయడం జరిగింది. గంజాయి నివారణకు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ గారు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, డిస్పీలు వెంకటాద్రి, వెంకట్రామయ్య, నాగభూషణం, యుగంధర్ బాబు, వినోద్ కుమార్, కెవి మహేష్, ఇలియాజ్ భాషా, డిపిఓ ఎఓ సురేష్ బాబు, సిఐలు ఉన్నారు.



# చెరువులో గురుసు అక్రమ తవ్వకాలు..!

- జెసిబి, ట్రాక్టర్లతో చెరువును గుల్ల చేస్తున్న అక్రమార్కులు
- పట్టించుకోని రెవిన్యూ,పోలీసు అధికారులు







**మండల పరిధిలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల మధ్య ఉన్న బసలదొడ్డి చెరువు అక్రమార్కులకు వరప్రసాదంగా మారింది. ఈ చెరువులో ఉన్న ఎర్రమట్టి, గరుసును అక్రమార్కులు ప్రతినిత్యం తోడేస్తూ రూ.లక్షలు సంపాదిస్తున్నారు.గతంలో అధికారులు పలు మార్లు అక్రమార్కులపై చర్యలు తీసుకున్నా ఎటువంటి ఫలితం లేకుండా పోతోంది. అక్రమార్కులు ఎవరికి భయపడకుండా యధేచ్చగా ఎర్రమట్టి,గరుసు తోడేస్తూ అక్రమార్కుల సంపాదనకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది.**

**మంత్రాలయం,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఇందులో భాగంగానే బుధవారం చెరువులో సుమారు 20 ట్రాక్టర్లు,ఒక జెసిబితో ఉదయం నుండి సాయంత్రం వరకు చెరువును తోడేశారు.ఎవరి అనుమతులు లేకుండా పెద్దపెద్ద గుంతలు తీసి మట్టిని యధేచ్చగా తోడారు.అక్రమార్కులు ఇంత తెగించి చెరువును తోడేసి గుల్ల చేస్తున్నా రెవిన్యూ,పోలీసు అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు.అక్రమార్కులు ఇచ్చే మామూళ్ళకు అలవాటు పడి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.స్థానిక రెవిన్యూ అధికారులు మాత్రం కోసిగి మండలం,డి.బెళగల్ స్థలంలోని చెరువులో తవ్వినట్లు తెలియజేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో అక్రమ త్వకాలు జరుపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జర్నలిస్టు స్థలాల్లో మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి



**కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జర్నలిస్టు స్థలాల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. బుధవారం జగన్నాధ గట్టు ప్రాంతంలోని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని సిపిఎం పార్టీ అధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి కార వ్యవర్గ సభ్యులు నిర్మల, కెవి నారాయణ, నగర కార్యదర్శులు రాజశేఖర్, రాముడు, ఏపీడబ్ల్యుజేఎఫ్ జిలాల్ల అర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, నాగేంద్ర, పాణ్యం ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్‌లు పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా దేశాయ్ మాట్లాడుతూ నగరంలో జర్నలిస్టుల కోరిక మేరకు 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జగన్నాధ గట్టుమీద సర్వేనం.478లో 15.44 ఎకరాల భూమిని ది కర్నూలు జర్నలిస్టుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి కేటాయించారు. ఇందుకు గాను జర్నలిస్టులకు అప్పటి మార్కెట్ ధర ప్రకారం రూ.65 లక్షలు ప్రభుత్వానికి చెల్లించారు. అయా స్థలాల్లో అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదు. అక్కడి విద్యుత్, తాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు లేకపోవడంతో జర్నలిస్టులు ఇళ్ళ నిర్మించుకోలేకపోయారు. ఇదే అదనుగా భావించి కొందరు మట్టి తవ్వకాలు చేస్తున్నారని విమరి ్శంచారు. కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజేఎఫ్ నాయకులు రమేష్, చెన్నయ్య, విజయ్ కరణ్, ఎపీయుడబ్ల్యుజె నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్‌పై న్యూసెన్సు..

**(మొదటి పేజీ తరువాయి ) :** ముఖ్యంగా విద్యార్థులు ఈ మార్పును గమనించి జాగ్రత్తలు పాటిస్తూ పరీక్షలు రాయాల్సి ఉంటుంది.. ఒకవేళ పార్-ఏ ప్రశ్న పత్రంలోని సమాధానం రెండో జవాబు పత్రంలో రాస్తే అది లెక్కరాదని సూచిస్తున్నారు.. కావున ఈ సైన్స్ విద్యార్థులకు నూసెన్స్‌గా మారిందని చెప్పవచ్చు.. ఈ సైన్స్ పరీక్ష విద్యార్థుల భవితకు నిజంగా పరీ(శి)క్షగానే మారినట్లు తెలుస్తోంది.. ఈ ఏడాది నూతనంగా ప్రవేశపెట్టిన ఈ విధానంపై ముందుగా ఆయా పరీక్ష కేంద్రాల్లోని తరగతి గదుల్లో ఇన్విజిలేటర్లు విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాధికారులు సూచించారు.. అయితే ఈ విషయాన్ని ఎంత మంది ఇన్విజిలేటర్లు పాటించి విద్యార్థులను అప్రమత్తం చేస్తారో వేచి చూడాల్సిందే..

## సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**ఆలూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామానికి చెందిన తెదేపా మద్దతుదారులు దస్తగిరి గౌడ్,శేఖర్‌గౌడ్,కౌలుట్ల తదితరులు మంత్రి గుమ్మనూరు జయరాం సమక్షంలో వైకాపా పార్టీలో చేరారు. వీరికి మంత్రి జయరాం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ వైకాపాలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యతన కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. సిఎం జగన్ నాలుగేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

పత్తికొండ,ఏప్రిల్12,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో ఏప్రిల్ 14వ తేదిన నిర్వహించే అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక గెస్ట్‌హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరుతామన్నారు. ఈ ర్యాలీలో దళిత సంఘాల నాయకులు,ఎస్సీ,బీసీ,మైనార్టీ సంఘాల నాయకులందరూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ ,మైనార్టీ నాయకులు శ్రీనివాసులు,రాముడు,వడ్డె హనుమంతు,దొరస్వామి,చంద్ర,పరమేశ్‌లు కోరారు. ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులుగా రామదాసురెడ్డి



**అవుకు,ఏప్రిల్12,ప్రభాతవార్త:** బనగానపల్లె వార్త నియోజకవర్గ ఇన్‌చార్ ్జగా పనిచేస్తున్న సాధనగిరి రామదాసురెడ్డి ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నంద్యాల పట్టణంలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో ఏపీయు డబ్ల్యూజే కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులుగా బన గానపల్లెకు చెందిన పాత్రికేయుడు సాధనగిరి రామ దాసురెడ్డి ఎంపికయ్యారు. ఇందుకు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## పూడిక తీత పనులను పరిశీలించిన ఏపీడీ



**గోనెగండ్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కుంటలో పూడిక తీత పనులను ఎమ్మిగనూరు ఏపీడీ అల్లీపీర పరిశీలించారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ సమీపంలోని జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. తుకుంటలో పూడిక తీత పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుకుంటలో చేపడుతున్న పనులకు ఉపాధి కూలీలకు కోలతల ప్రకారం పనిచేస్తే రూ.272 వేతనం పడుతుందని తెలిపారు. ఈ తుకుంటలో పూడిక తీత వల్ల చుట్టు పక్కల ఉన్న బోర్లు,బావులలో నీటిజల పెరుగుతుందని తెలిపారు. ప్రతి కూలీ బ్యాంక్ అకౌంట్ బుక్కుకు ఆధార్‌కార్డు,జాబ్‌కార్డు లింక్ చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రతి ఉపాధి కూలీకి రూ.272 కూలీ పడేలా పని చేయాలని సూచించారు. అలాగే ఉపాధి కూలీలకు ఏపీడీ అల్లీపీర ఆధ్వర్యంలో మజ్జిగా పంపిణీ చేశారు. వేసవి కాలం కావడంతో ఉపాధి కూలీలు త్వరగా వచ్చి తమ పనులను కోలతల ప్రకారం చేసుకొని వెళ్లలని ఆయన కోరారు. ఇన్‌చార్జి ఏపీవో,ఇసీ ఉస్మాన్‌భాష,టీఏ మల్లికార్జున,పీల్డ్ అసిస్టెంట్ సలాం,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో దాహము తీర్చడము ఎంతో పుణ్యము

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** వేసవి కాలంలో పట్టెడు అన్నము పెట్టడము కంటే గ్లాసు మంచినీళ్ల ఇవ్వడము ఎంతో పుణ్యమని మేజరు గ్రామ పంచాయితీ ఉపసర్పంచు కోపరేటవ్ టౌన్ బ్యాకు అధ్యక్షులు సముద్రాలశ్రీనివాసరావు, జిసిఆర్ సూర్యానారాయణ రెడ్డి అన్నారు. బుదవారము పట్టణంలోని నాగుకట్ట వద్ద మానవతా స్వచ్ఛంద సంస్థ అద్వర్యంలో చలివేంద్రమును ఏర్పాటు చేశారు దీనిని కోఅపరేటవ్ టౌన్ బ్యాంకు అద్యక్షులు సముద్రాల.శ్రీనివాసరావు,ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి ప్రారంబించారు. ఈసందర్బముగా టౌన్ బ్యాంకు అద్యక్షులు సముద్రాలశ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో మా తండ్రి సముద్రాల నారాయణశెట్టి(భీమయ్య) జీవించి ఉన్న కాలంలో మానవతా సేవా సంస్థకు ప్రతి ఏడాది రూ 10000అర్ధిక సహాయం అందిస్తానని చెప్పిన ప్రకారము మా తండ్రి జ్ఞాపకార్థము అయన మాట నేరవుర్చడము కోసం రూ 10000 సంస్థకు అందించడము జరిగిందని కూడా చెప్పారు. ఈకార్యక్రమంలో సంస్థ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, జివిసుబ్బారెడ్డి దాదు.రామసుబ్బారెడ్డి, రామచంద్రరాజు, లహరి సూవెలర్సు కాల్వ నాగేశ్వరరావు, మాజీ సైనికుడు సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో విష్ణుసేనా ఆధ్వర్యంలో అంతరాష్ట్ర కబాడీ పోటీలు

**గూడూరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఈ నెల 17 వ తేదిన ఇక్కడ వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి జాతరను పురస్కరించుకొని విష్ణుసేనా ఆధ్వర్యంలో అంతరాష్ట్ర కబాడీ పోటీలను నిర్వహిస్తున్నట్లు విష్ణుసేన నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను స్థానిక వాల్మీకీ దేవాలయ ఆవరణంలో నిర్వహిస్తున్నారు. పోటీలల్లో పాల్గొనే వారు ఇక్కడకు వచ్చి పోటీలలో పాల్గొనాలని కోరారు. పోటీలల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.40వేలు,రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతిగా రూ.20వేలు,నాల్గవ బహుమతిగా రూ.10వేలు అందిస్తున్నట్లు విష్ణుసేన సభ్యులు తెలిపారు.

## అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తే జైలుకే... ; ఎస్ఐ

**- కర్ణాటక మద్యం తరలిస్తున్న నలుగురు అరెస్టు**



**కౌతాళం, ఏప్రిల్12, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తే జైలుకు పంపుతామని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో తన సిబ్బందితో ఉప్పరహాల్ గ్రామశివారులో గల రామకమ్మ గుడి వద్ద నలుగురు వ్యక్తులు, కిందిగిరి మునిస్వామి, నాగప్ప, బోయ ప్రకాష్, ఎస్.అయ్యప్ప, బదినేహాల్ గ్రామస్తులు వీరికి కర్ణాటక నుంచి మద్యం సరఫరా చేస్తున్న అయ్యప్పలు మూడు మోటార్‌సైకిళ్లపైన 26 కర్ణాటక ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ బాక్సులను తీసుకొని వస్తుండగా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్లు, 26 మద్యం బాక్సులను స్వాధీనం చేసుకొని, ఐదు మంది ముద్దాయిలలో సరఫరా చేసిన అయ్యప్ప పారిపోగా, మిగిలిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.

## వేదావతి ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో నిర్మించాలి

**- ఆరోణోదయ సంస్కృతిక సమైక్య తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ విమలక్క,ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి**

**ఆలూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల పూర్తి సామర్థ్యంతో నిర్మించి,ఆస్పరి మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తించాలని అరోణోదయ సంస్కృతిక సమైక్య తెలుగు రాష్ట్రాల ఇంచార్ జ విమలక్క,ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి,ఆర్‌సిసి రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్,రాజ్‌కుమార్,ఆర్‌సిసి నాయకులు అర్జున్ వాల్మీకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ (ఆర్‌సిసి)మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల పూర్తి సామర్థ్యంతో నిర్మించి ఆస్పరి మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తించి యురోనియం తవ్వకాలను ఉప్పు నుండి తప్పించాలని కోరుతూ మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామం నుండి ఆస్పరి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కరువు,వలసలకు నిలయమైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వేదావతి,ఆర్‌డిఎస్ కుడి కాలువలను నిర్మిస్తున్నారన్నారు. వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిలతో నిర్మించడానికి బదులుగా 3టిఎంసిలతో నిర్మిస్తున్నారని ఇలా అయితే పశ్చిమ ప్రాంత ప్రయోజనం నెరవేరదన్నారు. ఈ ప్రాజెక్టును 8టిఎంసిలతో నిర్మించాలన్నారు. మరోవైపు ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని దీనికి కూడా 4టిఎంసిలను కేటాయించాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని 8టిఎంసిలతో నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మొదటి ఆన్‌లైన్ మెట్టులో వేదావతి ద్వారా ఈ మండలానికి సాగునీరందిస్తామని చెప్పి ఆన్‌లైన్‌మెంట్ మార్చి ప్రాజెక్టు సామర్థ్యం 3టిఎంసిలకు కుదించి ఆస్పరి మండలాన్ని నాన్‌ఆయకట్టు మండలంగా గుర్తించాలన్నారు. 2016లో యురేనియం తవ్వకాల కోసం ఈ మండలంలో అన్వేషణ జరిగినట్లు సమాచారం. అందుకోసం ఈ మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తించలేరే మోనన్న సందేహం ప్రజలకు ఉందన్నారు. వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల పూర్తి సామర్థ్యంతో నిర్మించి ఆస్పరి మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర, అవతారం,రామ్‌చరణ్,మహేంద్ర,రాజు,చిన్నహోతూరు వరదరాజులు,మధు,అనిల్ వర్మ తదితరులున్నారు.

## పశువులకు కరువైన వైద్యసేవలు

**మద్దికెర,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నిత్యం ఎంతో రద్దీగా ఉన్నటువంటి ప్రదేశంలో పశువైద్యశాల ఉన్నది. వైద్య అధికారులు సిబ్బంది మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా ఉదయం 11.30కి తాళాలు వేసి వారి సొంత లాభార్జన కోసం వేరే ప్రదేశంలో వృత్తిని నిర్వహించడం జరుగుతున్నదని గ్రామంలో పశువులకు వైద్యం చేయించడానికి వచ్చిన రైతులు వాపోతున్నారు. ఈ వైద్యశాలలో వైద్యాధికారి గత 15సం॥ల నుండి ఇదే ఊరిలో వృత్తిని కొనసాగిస్తూ చూపము చుట్టంలా వచ్చి వెళ్లిపోతున్నాడని పశువుల వైద్యం కోసం వచ్చిన రైతులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వైద్యసేవలపై ఉన్న ప్రేమ ప్రభుత్వ వైద్య సేవలపై లేదని పశువులకి కొన్ని మందులు ఇక్కడ దొరకడం లేదు..బయటికి పోయి డబ్బులు వెచ్చించి తెచ్చుకోండి అని కూడా అనేకసార్లు రాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగికి ఐదు సంవత్సరాల తర్వాత బదిలీ చేసే అధికారం పైస్థాయి అధికారులకు ఉన్నా ఈ అధికారిని మాత్రం బదిలీ చేయకుండ ఉన్నారన్నారు. ఇప్పటికైనా సక్రమంగా విధులు నిర్వహించి ప్రభుత్వ వైద్య సేవలు పశువులకు అందించే వైద్యాధికారిని నియమించాలని పలువురు కోరారు.

## సిపిఎస్ రద్దు కొరకు ఏపీ జెఏసీ ధర్నా



**కర్నూలు కలెక్ట రేట్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** రా ష్ట ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై స్పందించడం లేదని ఏపీ జెఏసీ అమరావతి జిల్లా అధ్యక్షులు గిరి కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ నందు బుధవారం ఉద్యోగస్థులు ధర్నా నిర్వహించారు. ఈసందర ్భంగా గిరి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్థులకు ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ రద్దు మరియు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని వీటి కొరకు ప్రభుత ్వంపై వత్తిడి తెచ్చేందుకు ఈనెల 18న టీచర్స్ అధ్వర్యంలో 25న కాంట్రాక్టు, అవుట్‌సోర్సి ంగ్ వారు, 29న జిల్లాలోని అన్ని విభాగాల నుంచి ధర్నా చేస్తామని తెలిపారు. ఈధర్నాలో ఏపీ జెఏసీ జిల్లా అధ్యక్షులు గిరి కుమార్‌రెడ్డి, నాగరమణయ్య, గిడ్డయ్య, డిఆర్‌డిప రాష్ట్ర అద్యక్షులు సూర్యబాబు, జనరల్ సెక్రెటరీ ఏపీ జెఏసి అమరావతి మరియు వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సచివాలయంలో భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలిన

**కొత్తపల్లి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందికుంట గ్రామ సచివాలయంలో భూ రిజిస్ట్రేషన్ల ఏర్పాట్లను ఆత్మకూరు సబ్ రిజిస్టర్ ఆదినారాయణ పరిశీలించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రీ సర్వే పూర్తి కావడంతో సచివాలయంలో రిజిస్ట్రేన్లు నిర్వహించేందుకు కావలసిన సాప్ట్‌వేర్లు పరికరాల గురించి వివరించారు. కొన్ని అవసరమైన పరికరాలు లేక పోవడంతో వాటిని త్వరగా ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం చెంచులపై విచారణ జరపాలి

**శ్రీశైలంప్రాజేక్టు,ఏప్రిల్12,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం పరిదిలోని మేకలబండ చెంచులపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ బుదువారంనాడు శ్రీశైలం మండల తహశీల్దార్ రాజేంద్రసింగ్‌ను గిరిజన నాయకుడు ఎ.బద్రునాయక్ అద్వార్యంలో వినతిపత్రంను అందజేసారు. మేకలబండలోని చెంచులు కొందరు కులాంతర వివాహాలు చేసుకోని చెంచులుగా చలామణి అవుతూ దేవస్థానంలో ఉధ్యోగాలు,అటవిశాఖలో ఉధ్యోగాలు,దేవస్థానంలో వ్యాపార దుఖాణాలు,తదితర వంటివాటిని లబ్ధిపొందుతూ నిజమైన చెంచులకు అందల్సాన రాయితీలను అక్రమంగా అనుభవించడం జరుగుతుందని పేర్కన్నారు. అదే విధంగా కులాంతర వివాహాలు చేసుకోని చెంచులుగా చెలామణి అవుతున్న 8 మంది ఆదార్‌కారు ్డలు,రెషన్ కార్డులు,వారి కుల దృవికరణ పత్రాలను పరిశీలించి వారిపై చర్యలు తీసుకొవాలని తహశీల్దార్‌ను కొరారు. ఈక్రమంలోనే వాస్తవాలను అదికారులు విచారించి వారు లబ్ధిపొందుతున్న వాటిని తొలగించి,శాఖపరమైన చర్యలకు ఉపక్రమించి నిజమైన గిరిజనులకు ఉపాది అవకాశాలు కల్పించాలని వారు కొరారు. ఈ విషయంపై తహశీల్దార్ స్పదించి విచారణ జరపడం జరుగుతుందని వారికి తెలిపినట్లు తెలిపారు.

## స్టీల్‌ప్లాంట్, యూనివర్శిటిలు, కియా మోటార్స్ టిడిపి హాయంలో వచ్చాయి



**కర్నూలు న్యసిటి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విచ్చేయుచున్న సందర్బంగా సమావేశానికి తెలుగుదేశం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. సమావేశంలో సోమిశెట్టి నవీన్,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పి గోపినాథ్ యాదవ్, ఎస్ అబ్బాస్, రాజు, రవి మర్యాదపూర్వకంగా ఆయనను ఆహ్వానించారు. ఈసందర ్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి వినయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాయలసీమ చాల వెనకబడి ఉందని అందులో ముఖ్యంగా కర్నూలు జిల్లా చాల వెనకబడి ఉందని కడప స్టీల్ ప్లాంట్ గానీ, చిత్తూరు జిల్లాకు మంచి యూనివర్శిటిలు, ఐటి సెక్టార్లు ఉన్నాయని, అనంతపురం జిల్లాకు కియామోటార్స్ మ్యానుఫ్యాక్షరింగ్ యూనిట్ ఉందని అలా కర్నూలుకు ఒక ఇండస్ట్రీగాని, పరిశ్రమ గానీ ఒక మంచి ఐటి సెక్టార్ గానీ మంచి ఇన్ఫ్రాస్ట్రక్షర్ లేదని ఈవిషయాలను తప్పక నారా లోకేష్‌కు తెలియజేసి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు అభివృద్ధి చేయాలని వారిని కోరారు.

## ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక అందాలి

**గడివేముల, ఏప్రిల్12, ప్రభాతవార్త ;** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక అందజేయాలని, అందుకోసం మండల టీం సన్నద్ధంగా ఉండాలని, జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ పరిశీలనకు వచ్చిన రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టాకు పాయింట్‌ను ఏర్పాటుకు తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల టీంకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్టాకు పాయింట్‌లో తరగతి గదులు కారకుండా ఉండాలని, బండపరుపు కుంగకుండా ఉండాలని, సెక్యూరిటీ ఉండేవిధంగా చూడాలని ఎంఈఓ రామకృష్ణ, ఏపీఎం యంహెచ్‌ఓ హజరత్‌లకు సూచించారు. రాష్ట్ర పరిశీలకుల వెంట జిల్లా అధికారి లలితకుమారి, అసిస్టెంట్ ఏఎంఓ ఉర్దూ యూనిస్‌బాషా, మండల టీంతో పలు విషయాలు చర్చించారు. ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ హిదయతుల్లా, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌కుమార్, ఐఓఆర్‌టీలు పకీర్‌సాహెబ్, ఆంజనేయులు, సీఆర్‌పీలు రాజేష్, నాగరాజు పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల నుండి పాఠశాల స్థలాన్ని కాపాడండి:ఏఐఎస్‌ఎఫ్

**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం),ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలోని ఎస్‌ఎంకెవి పాఠశాల స్థలాన్ని భూకబ్జాదారుల నుండి కాపాడాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు థామస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల వద్ద ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా పాఠశాలకు చెందిన భూమి స.నం 48-1లో 5.55 ఎకరముల స్థలం హైస్కూల్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటినుండి నేటివరకు ఎంతోమంది విద్యార్థులు మంచి చదువులు చదువుకొని పాఠశాలకు,గ్రామానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అయితే కొన్ని రోజులుగా రియల్టర్ల కన్ను ఈ భూమిపై పడినట్లు వెల్లడించారు. గత మూడు రోజులక్రితం అక్రమార్కులు రాత్రికి రాత్రి రెండు ఎకరముల స్థలాన్ని అక్రమంగా,అన్యాయంగా,దౌర్జన్యంతో దున్నినట్లు చెప్పారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పాఠశాల స్థలాన్ని అక్రమార్కుల నుండి కాపాడాలని,విద్యార్థుల చదువులకు ఎటువంటి ఆటకంకం లేకుండా చూడాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాము అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మన బడి నాడు నేడు పనులను పరిశీలించిన జిల్లా కో- ఆపరేట్వివ్ అధికారి



**పగిడ్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో బుధవారం ప్రత్యేక అధికారి, జిల్లా కో -ఆపరేట్వివ్ అధికారి విజయకుమారి నెహ్రూనగర్ ఎంపిపిఎస్ పాఠశాల, లక్ష్మాపురం ఎంపియుపిఎస్ (తెలుగుమీడియం) పాఠశాల, ప్రాతకోట జెడ్పీపాఠశాలలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం, మన బడి నాడు నేడు పనులను పరిశీలించారు. ప్రాతకోట జెడ్పీపాఠశాలలో మధ్యాహ్నం భోజన నిర్వాహకులు రుచికరమైన భోజనం చేయలేదనీ వారిపై అసహనం వ్యక్తం చేశారు. వారికి తక్షణమే మెమోలు జారీచేయాలనీ మండల విద్యాశాఖాధకారి సుభాన్ అదేశించారు. పాఠశాలలలో మరుగు దోడ్లు, హౌసింగ్ పథకం తనిఖీ చేశారు. గృహనిర్మాణ లబ్ధిదారులతో ముఖాముఖ మాట్లాడారు. ఈ కార ్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బివి రమణ, మండల విద్యాశాఖాధికారి సుభాన్, హౌసింగ్ ఇంజనీర్ జ్యోతి, గ్రామసచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఆదోనిటౌన్, ఏప్రిల్12, ప్రభాతవార్త ;** శ్రీ మాతాపరమేశ్వరి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు జి.రంగస్వామి, ప్రధాన కార్యదర్శి యు.కొండయ్య, కోశాధికారి ఎ.వెంకటేశులు, ఉపాధ్యక్షులు యు.చంద్రయ్య, టి.సి.వెంకటస్వామి, యు.నంసింహులు, సంయుక్త కార్యదర్శి జి.రామకృష్ణ, టి.తిరుమలేష్, సహాయ కోశాధికారి యు.మాధవ, మనోజ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు ప్రతిఒక్కరు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎండవేడిమికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు ప్రజలకు సూచించారు.

## అంగన్‌వాడి కేంద్రానికి ఫర్నీచర్ వంటసామాగ్రి అందజేత

**దేవనకొండ,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామ అంగన్‌వాడి కేంద్రానికి గ్రామ సర్పంచ్ రంగస్వామి తండ్రి చంద్రన్న 4కుర్చీలు,2చాపలు,వంటసామాగ్రికి అవసరమయ్యే పప్పు కుక్కర్‌ను బుధవారం విరాళంగా అందచేశారు. ఈ సందర్బంగా వైసిపి నాయకులు చంద్రన్న మాట్లాడుతూ విద్యారంగానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీఠ వేశారన్నారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుమిత్రమ్మ మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ మంగమ్మ పాల్గొన్నారు.

## మన బడి నాడు నేడు పనులను పరిశీలించిన జిల్లా కో- ఆపరేట్వివ్ అధికారి

**పగిడ్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో బుధవారం ప్రత్యేక అధికారి, జిల్లా కో -ఆపరేట్వివ్ అధికారి విజయకుమారి నెహ్రూనగర్ ఎంపిపిఎస్ పాఠశాల, లక్ష్మాపురం ఎంపియుపి ఎస్ (తెలుగుమీడియం) పాఠశాల, ప్రాతకోట జెడ్పీపాఠశాలలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం, మన బడి నాడు నేడు పనులను పరిశీలించారు. ప్రాతకోటజెడ్పీపాఠశాలలో మధ్యాహ్నం భోజన నిర్వాహకులు రుచికరమైన భోజనం చేయలేదనీ వారిపై అసహనం వ్యక్తం చేశారు. వారికి తక్షణమే మెమోలు జారీచేయాలనీ మండల విద్యాశాఖాధకారి సుభాన్ అదేశించారు. పాఠశాలలలో మరుగు దోడ్లు, హౌసింగ్ పథకం తనిఖీ చేశారు. గృహనిర్మాణ లబ్ధిదారులతో ముఖాముఖ మాట్లాడారు. ఈ కార ్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బివి రమణ, మండల విద్యాశాఖాధికారి సుభాన్, హౌసింగ్ ఇంజనీర్ జ్యోతి, గ్రామసచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహయకులు పాల్గొన్నారు.

## దేవదాయశాఖ కమిషనర్‌ను కలిసిన వీహెచ్‌ఎస్ నాయకులు

**ఆదోనిటౌన్, ఏప్రిల్12, ప్రభాతవార్త ;** గతంలో కర్నూలు జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన సత్యనారాయణను విరాట్ హిందుస్థాన్ సంఘం నాయకులు బుధవారం కలిసి సన్మానించారు. విజయవాడ కార్యాలయంలో ఆయన చార్జ్ తీసుకున్న సందర్భంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు వారికి శాలువాతో సన్మానించారు. గతంలో కర్నూలు కలెక్టర్‌గా వారు పెద్దదతుంబళం రామాలయం విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేశరని, ఇప్పుడు ఆయన కమిషనర్ కావడం అభినందనీయమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. రాష్ట్రంలోని దేవాలయ భూముల ఆక్రమణలు తొలగించడంలో చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పెద్దతుంబళం రామాలయాన్ని సందర్శించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ ధార్మిక సంస్థల పెద్దలు, సమాజ పెద్దలు కలిసి వస్తే అన్ని సమస్యలకు త్వరగా పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

**గూడూరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని గూడూరు మండలం మల్లాపురం సర్పంచ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మల్లాపురం గ్రామంలో నువ్వే మా నమ్మకం జగనన్న సిట్టక్కర్లను ఇళ్లకు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాయన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని పథకాలు ఆంధ్రలో అమలు చేశారన్నారు. పార్టీలకు అతీతరంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైకాపానే అధికారం చేపట్టబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సుల్తాన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్,జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఏపిఎన్‌జివోస్ నాయకులు



**దేవనకొండ,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** నూతనంగా కర్నూలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సృజన,నూతన జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్యలను పత్తికొండ ఏపిఎన్‌జీవోస్ తరుపున సాయిబాబా,ఈశ్వరయ్యలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మైపర్ జాబ్ మేళాలకు విశేష స్పందన

**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో మైపర్ కళాశాల యందు హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ వారి సహకారంతో పూల్ క్యాంపస్ నిర్వహించడం జరిగింది. ఈక్యాంపస్ డ్రైవ్‌కు ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ పాల్గొనడం జరిగింది. నిరుద్యోగ యువత ఇటువంటి క్యాంపస్ డ్రైవ్‌లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్యాంపస్ డ్రైవ్ నందు బిఎస్సీ, కెమిస్ట్రీ, బికాం, బిఏ, ఐటిఐ, డిప్లొమా, బి ఫార్మసీ, ఎంఎస్సి విద్యార్హత కలిగిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈక్యాంపస్ డ్రైవ్‌లో 41 మంది ఉదో ్యగ అర్హత సాధించారు. 41మందిలో 21 మంది మైపర్ ఫార్మసి కళాశాలకు సంబంధించిన విద్యార్థులు వున్నారు. ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ అభినందిచారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డా.కె.సురేష్‌లు పాల్గొన్నారు.

## సంజామల యంపిడిఓగా నాగకుమారు బాధ్యతలు



**కోవెలకుంట్ల,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** సంజామల యంపిడిఓగా మళ్లి నాగకుమారు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఇక్కడ పని చేస్తు చిత్తూరు జిల్లాకు బదలీ కావడముతో అక్కడ సూపడెంట్‌గా పని చేస్తున్న విజయకుమారరెడి ఇంచార్జి యంపిడిఓగా కొనసాగారు అయితే ప్రభుత్వం తిరిగి నాగకుమారు సంజామలకే బదలీ చేయడముతో అయన బుదవారము బాద్యతలు స్వీకరించారు.

## ఏపీడబ్ల్యుజె నూతన కమిటీ ఏర్పాటు

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఏపీడబ్ల్యుజె నూతన కమిటీ ఏర్పాటు అయింది. నంద్యాల నూతన కమిటీ అధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు తాము సహకారం అందిస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి హామి ఇచ్చారు. నంద్యాలలోని ఆర్‌కె ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఏపీడబ్ల్యుజె నూతన జిల్లా కమిటీ మహాసభ జరిగింది. మొట్టమొదటి మహాసభ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నంద్యాల జిల్లా కన్వీనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నందికోటూర్కరు ఎమ్మెల్యే తోగరూరు అర్థర్, టిడిపి నాయకులు ఎవి సుబ్బారెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఏపీడబ్ల్యుజె రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులు, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏపీడబ్ల్యుజె జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో జర్నలిస్టు పాత్ర ప్రముఖమైందన్నారు. ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తు పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా తమవంతు సహకారం అందించడం అభినందనీయం అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్న అనేక మంది పేదరికం, సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా జర్నలిస్టులు గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నప్పటికి కొంత అలస్యం అవుతందని తెలిపారు. జర్నలిస్టులు యూనియన్ల కోరిక మేరకు నంద్యాలలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు, జర్నలిస్టులకు నూతన గృహాలు, అక్రిడేషన్లు తదితర వసతులు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తామన్నారు. తనదనంతరం ఏపీడబ్ల్యుజె జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యే కాటసాని, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, తాతిరెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిధులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా నూతన కమిటీ: ఏపీడబ్ల్యుజె జిల్లా నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా జనార్ధన్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా కనకం రాజు, జిల్లా అధ్యక్షునిగా లక్ష్మీనరసింహా అలియాస్ మధుబాబు, ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్‌బాష, అర్గనైజింగ్ సెక్రెటరీగా సాయివర్మ, ఉపాధ్యక్షులుగా సాక్షి విలేఖరీ అవుల మద్దిలేటి, ఆత్మకూరు శ్యాం, బనగానపల్లె రామదాసు, మల్లిఖార్జున, జ్యోతి సహాయ కార్యదర్శిగా డోన్ రమణ, నందికోట్కూరు రామాంజనేయులు, నంద్యాల పల్లె వెలుగు జావిద్, కోశాధికారిగా ఆళ్లగడ్డ 10 టివి మద్దిలేటి, కార్యవర్గ సభ్యులుగా బాలు, మహేష్, ఆత్మకూరు రవికుమార్, నందికోట్కూరు. పరమేష్, మహానంది ఆంధ్రజ్యోతి విలేఖరి బాలకృష్ణ, పాణ్యం శ్రీనివాసులు, బేతంచెర్ల నారాయణ, వెలుగోడు రఘురామయ్య, నంద్యాల మహబూబ్‌బాష, కోవెలకుంట్ల శ్రీనివాసులు, శ్రీశైలం విజయ్, కొలిమిగుండ్ల శేఖర్‌రెడ్డి, నంద్యాల నాగమణి, ఆళ్లగడ్డ బ్రహ్మం, బండిఆత్మకూరు ఇస్మాయిల్‌లను ఏకగ్రీవంగా నియమించారు.

## ఏపీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షులుగా రామదాసురెడ్డి

**బేతంచెర్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** బనగానపల్లె వార్త దినపత్రిక నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాత్రికేయుడిగా పనిచేస్తున్న సాధనగిరి రామదాసురెడ్డి ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లాశాఖ ఉపాధ్యక్షులుగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నంద్యాల పట్టణంలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్ నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు,రాష్ట్ర నాయకుల సమక్షంలో జరిగిన కమిటీ ఎన్నికలో జిల్లా ఉపాధ్యక్షులుగా రామదాసురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికకావడం పట్ల పలువురు విలేకరులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులుగా 99టీవీ రిపోర్టర్ మదార్ సాహెబ్ ఎన్నిక కావడం జరిగింది.ఈ ఇరువురికి పలువురు పాత్రికేయులు అభినందనలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమం కోసం,హక్కుల సాధన కోసం నిర్విరామంగా కృషి చేస్తామని వారన్నారు.అభినందనలు తెలిపిన వారిలో బనగానపల్లె నియోజకవర్గ ఏపీయుడబ్ల్యూజే జర్నలిస్టులతోపాటు బేతంచెర్ల ఏపీయుడబ్ల్యూజే జర్నలిస్టులు ఉన్నారు.

## ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్‌గా నందిపల్లె నారాయణ ఎన్నిక

**- హర్షం వ్యక్తం చేసిన మండల విలేకరులు**

బేతంచెర్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త: బేతంచెర్లకు చెందిన సీనియర్ పాత్రికేయుడు నందిపల్లె నారాయణ బుధవారం జిల్లా కేంద్రమైన నంద్యాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన జిల్లా కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నిక కావడం పట్ల మండల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.నందిపల్లె నారాయణను కలుసుకుని అభినందనలను తెలియజేశారు.తన పై యూనియన్ పెద్దలు పెట్టిన బాధ్యతలను నెరవేరుస్తూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల జర్నలిస్టులు భూపాల్ నాయుడు,వి.బి.రాముడు,సుమంత్,సుబ్బరాయుడు,కోల నాగరాజు,మదన్,నాగమధు తదితరులు ఉన్నారు.

## ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా రామదాసురెడ్డి ఎంపిక

**బనగానపల్లెరూరల్,ఏప్రిల్12,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఏపీయుడబ్ల్యూజే నూతన కార్యవర్గం ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులుగా వార్త బనగానపల్లె పీసీ ఇన్‌చార్జ్ సాధనగిరి రామదాసురెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులుగా 99టీవీ మదార్ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం నంద్యాల జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర శాఖ అధ్యక్ష,కార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు,చందు జనార్దన్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ నూతన కార్యవర్గ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా అవుకు,కొలిమిగుండ్ల విశాలాంధ్ర విలేకరులు శేఖర్‌రెడ్డి,చలమయ్యలు ఎన్నికయ్యారు.

## టైలర్ కుటుంబానికి ఆర్థికసహాయం

**వెల్దుర్తి,ఏప్రిల్12,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన టైలర్ కుమ్మరి యల్లయ్య ఇటీవల అకాలమరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల టైలర్స్ అసోసియేషన్ నాయకులు,పత్తికొండ అసోసియేషన్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.తమవంతుగా కొంత నగదును అతని భార్య కె.సరోజకు ఆర్థికసహాయాన్ని అందించారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలిపాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ వెల్దుర్తి మండల అధ్యక్షులు కె.తిమ్మప్ప,నాయకులు రసూల్‌మియ్య,ఉసాన్‌బాష,రాజు, నవీన్,సద్దాం, దస్తగిరి,రామక్రిష్ణ,మహ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ముస్లింసోదరులకు ఎస్సై ఇఫ్తార్ విందు ఏర్పాటు



**వెల్దుర్తి,ఏప్రిల్12,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు బుధవారం రాత్రి జామియా మసీదులో ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు.రంజాన్ పవిత్రమాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ ప్రార్థన అనంతరం ఎస్సై,సిబ్బందితో కలిసి మసీదులోకి వెళ్ళి ముస్లిం సోదరులకు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉపవాసదీక్షలు పూనిన ముస్లిం సోదరులకు ఎస్సై తానే స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పత్తికొండ వక్ఫబోర్డ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్ ముస్లిం సోదరులు, గురువులతో కలిసి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డిని శాలువ,పూలమాలతో సత్కరించారు.ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో ఉండే ఉపవాసదీక్షలతో మంచి చెడుల గురించి మానవుని దైనందిన జీవితంలో ఎలా మసలుకోవాలో గురువులు అనునిత్యం ప్రార్థనలో ఉపదేశించడం మంచి లక్షణమని ఎస్సై అన్నారు.పరమతసహనం కలిగి ఉండి కులమతాలకు అతీతంగా నేడు మనమంతా కలిసి మెలిసి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.అందరు ఇలాగే సోదరభావంతో ఉండాలని ఎస్సై ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గురువులు, ముస్లిం పెద్దలు,యువకులు,ఎఎస్సై నర్సిరెడ్డి,ఎస్‌బి హెచ్‌సి భాజాహుస్సేన్,హెడ్‌కానిస్టేబుల్స్ నరసింహులు, సుధాకర్,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణకాంత్....



**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,12,ప్రభాతవార్త :-** కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా పోలీసు కార్యాలయంలో బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించినట్లు కృష్ణ కాంత్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు ఎఆర్ సిబ్బంది స్వాగతం పలికి గౌరవందనం చేయడం ఆనందదయకమన్నారు.ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కర్నూలు జిల్లాలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పై మానవతా గస్తకార చర్యలు తీసుకుంటామన్నారు.మహిళ భద్రత రోడ్డు భద్రత సైబర్ నేరాలు ఇల్లీగల్ యాక్టివిటీస్ పై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.రాయలసీమ వాకిగా కర్నూలు జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు.మీడియా సహకారం అందించాలన్నారు. బుధవారం కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్ ని కర్నూలు డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎం సీతారామమూర్తిని స్థానిక కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఏపి లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డిని సంతోష్ నగర్ లోని లోకాయుక్త కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ డిఎస్పీలు వెంకట్రామి వెంకట్రామయ్య నాగభూషణం యుగంధర్ బాబు వినోద్ కుమార్ కెవి మహేష్ ఇలియాజ్ భాషా డిపిఓ ఏఓ సురేష్ బాబు సిఐలు ఉన్నారు.

## సాంబవరం గ్రామ అభివృద్ధికి కృషిచేసి ఇచ్చిన హామిలు నెరవేరుస్తా - ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా, గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ది కార్యక్రమాలు తప్పక నేరవేరుస్తానని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి హామి ఇచ్చారు. బుధవారం సాంబవరంలో సిఎస్ఐ చర్చి కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వృషభరాజ బండలాగుడు పోటీలకు ఎమ్మెల్యే శిల్పా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాంప్రదాయాలను ప్రతిబింబించే ఎండ్ల బండలాగుడు పందేములను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నల యువకులను ఉత్సాహపరుస్తు ఎండ్లబండలాగుడు పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యమంలో పాల్గొని క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. అలాగే జగనన్నే మానమ్మకం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల మద్దతు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందిస్తున్నారని తెలిపారు ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర మ్‌న్ పిపి నాగిరెడ్డి, డా.జూపల్లె రాకేష్‌రెడ్డి, ఎంపిటిసి బోరెడ్డి భారతీ, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ఈటే ఐజయ్య, రెవ.ప్రాన్సిస్ విక్టర్ దాసరి దానియేలు, జమాల్, వెంకటస్వామి, ప్రకాశం, జయరాజు, దేవసహాయం పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు :- ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కడుమకుంట్ల,హుసేనాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మను ఆ గ్రామ వైసిపి నాయకులు ఊటకంటి అమర్‌నాథ్‌రెడ్డి,మాజీ సర్పంచ్ సునీతలు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్దిని వివరించి బక్‌లెట్‌లను అందచేశారు. అలాగే అర్హులైన నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండ అర్హతే ప్రమాణికంగా పార్టీలకతీతంగా అందచేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎంగా జగన్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆదిలక్ష్మి,సచివాలయ కన్వీనర్లు లంకాయిపల్లి హనుమంతు,లాలూ నాయక్,మాజీ ఎంపిటిసి రామాంజనేయులు,చౌడప్ప,రమేష్,బాబు నాయక్,జడ్‌పిటిసి పులికొండ నాయక్,మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,ఉమామహేశ్వరరెడ్డి,తుగ్గలి శేఖర్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,రాంపురం గోవిందరాజులు,హస్సేన్ సాహెబ్,ముక్కెళ్ల చిరంజీవి, అధికారులు,వాలంటరీలు,సిబ్బంది పాల్గొన్నారు.

## యాచకుడి డబ్బులు స్వాధీనం చేసుకున్న వక్ఫ్‌బోర్డు

**హొళగుంద,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి,షాషావలి దర్గాలో గత 30సం॥లుగా బిక్షాటన చేస్తున్న మహమ్మద్ షరీఫ్(72) కర్ణాటక నుంచి గత 30ఏళ్ల క్రితం ఎల్లార్తికి వచ్చాడు. దర్గా ప్రాంతంలో నివసిస్తూ బిక్షాటన చేసి రూ.2లక్షల90వేలు కూడబెట్టిన నగదును గ్రామానికి చెందిన కొందరు స్వాహా చేశారని పత్రికల్లో వార్త రావడంతో హొళగుంద ఎస్ఐ అబ్దుల్ జహీర్ బుధవారం దర్గా ఆవరణలో విచారణ చేపట్టారు. మృతుడు మహమ్మద్ షరీఫ్ మృతిచెందడంతో ఆయన వద్ద ఉన్న రూ.2లక్షల90వేలను వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అజీమ్‌కు ఎస్ఐ అబ్దుల్ జహీర్,ఆర్ఐ దినోజ్ రాజశేఖరన్,విఆర్ఓ ప్రహ్లాద్,దర్గా నిర్వాహకులు మల్లికార్జున సమక్షంలో అందచేశారు.

## రమణీయం ఆంజనేయ స్వామి రథోత్సవం



**ఆస్పరి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం బుధవారం అశేష జనవాహిని మధ్య వైభవంగా సాగింది. ఉదయం నుంచే స్వామి వారికి పుష్పాభిషేకం,ఆకుపూజ,మహామంగళారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అశేష జనసంద్రోహం మధ్య రథోత్సవాన్ని స్థానిక తిక్కతాత దర్గా వరకు లాగారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం తిరిగి రథోత్సవాన్ని యధాస్థానానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్,ఎంపిటిసి లక్ష్మి,వైసిపి నాయకులు భీమన్న,వెంకటేష్,శంకర్,సోమన్న,టిడిపి ప్రధాన కార్యదర్శి శేషనాయుడు,ఈరన్న,నారాయణ,తిక్కయ్య,నాగరాజు,రంగన్న తదితరులు పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమానికి ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జ వీరభద్రగౌడ్,వైకుంఠం మల్లికార్జున,మాజీ జడ్‌పిటిసి బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,టిడిపి సీనియర్ తాలుక నాయకులు భీమప్పచౌదరి,అనిల్ తదితరులు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వరప్రసాద్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 'వార్త కథనంపై స్పందించిన అధికారులు ..'

**:- ఉపాధి పనులపై సమీక్షించిన అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్**
**:- అందరికీ పనులు కల్పించాలంటూ ఆదేశం ..**

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి పనులపై ఎట్టకేలకు అధికారులు సమీక్షించారు. మంగళవారం "ఉపాధి కరువు - తప్పని వలసలు" అనే శీర్షికన వార్త పత్రికలో వెలువడిన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆశాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివుడు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులను పెద్ద ఎత్తున గుర్తించి, కూళీల సంఖ్య పెంచాలని, వారికి గిట్టుబాటు కూళీ వచ్చేలా చూడాలని పెర్కొన్నారు. వలసలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధి పథకంలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, కూళీ సొమ్ము కూడా త్వరగా కూళీలకు చేరే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బరాజు, ఎపిఓ గంగన్న, రాజబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జై బీమ్ ర్యాలీని విజయవంతం చేయండి

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఈనెల 14న నిర్వహించనున్న జై బీమ్ ర్యాలీని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ప్రజాసంఘాల నాయకులు అందరు కలిసి మాదిగ జేఏసిగా ఏర్పడి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా బుధవారం వారు కరపత్రం విడుదల చేశారు. అనంతరం మాదిగ జేఏసి కన్వీనర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ఈర్యాలీని బహుజనులు, అంబేద్కర్ వాదులు, ప్రతిఒక్కరు ఈర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన మాదిగలకు, బహుజనులకు పిలుపునిచ్చారు. మాదిగ జేఏసి అధ్యక్షులు నాయకులు సోమ సుందర మాదిగ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. నగరంలోని ప్రతి కళాకారుడు పాల్గొని జై బీమ్ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామిరెడ్డి, పోగు విజయ్ వెంకటరత్నం శంకర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కింది

**ఆదోనిలీగల్, ఏప్రిల్12, ప్రభాతవార్త ;** సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని రెండో వార్డులో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్నే మా నమ్మకం.... జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు చేపట్టారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి నిరుపేద సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలుపుతూ ముందుకు వెళ్లారు. అనంతరం వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షులు బి.దేవా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతవరకు అందాయి, అర్హులు ఉండి రాని వారు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలు సంతృప్తి చెందారన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాడన్నారు. అవినీతిరహితంగా నేరుగా అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేష్, మిలటరీ అంజని, బళ్లారి రఘు, వీరాంజి, కల్పవల్లి, కృష్ణ, దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## జై బీమ్ ర్యాలీని విజయవంతం చేయండి

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఈనెల 14న నిర్వహించనున్న జై బీమ్ ర్యాలీని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ప్రజాసంఘాల నాయకులు అందరు కలిసి మాదిగ జేఏసిగా ఏర్పడి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా బుధవారం వారు కరపత్రం విడుదల చేశారు. అనంతరం మాదిగ జేఏసి కన్వీనర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ఈర్యాలీని బహుజనులు, అంబేద్కర్ వాదులు, ప్రతిఒక్కరు ఈర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన మాదిగలకు, బహుజనులకు పిలుపునిచ్చారు. మాదిగ జేఏసి అధ్యక్షులు నాయకులు సోమ సుందర మాదిగ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. నగరంలోని ప్రతి కళాకారుడు పాల్గొని జై బీమ్ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామిరెడ్డి, పోగు విజయ్ వెంకటరత్నం శంకర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నంద్యాల జిల్లాలోకి యువగళం పాదయాత్ర ఆరంభం

**నంద్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఇప్పటిదాక 874.1 కిలోమీటర్లు నడిచారు. 69వ రోజు అయిన గురువారం పాదయాత్ర నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉదయం 10 గంటలకు ప్రవేశించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు నంద్యాల టిడిపి పార్లమెంటు ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. యువ నాయకత్వం అధ్వర్యంలో ప్రతిగ్రామంలో, ప్రతినియోజకవర్గంలో పాదయాత్ర రూట్‌మ్యాప్ తయారుచేశారు. గురవారం పాదయాత్రలోని వివరాల మేరకు 10.10 గంటలకు డి రంగాపురంలో స్థానికులతో మాటమంతి, 11.20 నల్లమేకలపల్లె గ్రామస్థులతో సమావేశం, 11.50కి రాంపురం క్రాస్ వద్ద స్థానికులతో మాటమంతి, 12.05 జక్కసాని కుంట్లతో ఎస్సీ సామాజిక వర్గీయులతో ముఖాముఖీ, 1.05 జక్కసాని కుంట్లతో భోజన విరామం. 3 గంటలకు జక్కసాని కుంట్ల యువతతో ముఖాముఖీ కార్యక్రమం 4 గంటలకు జక్కసాని కుంట్ల నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని 5 గంటలకు పిఆర్‌పల్లె గ్రామస్థులతో మాటమంతి, 6.40 గుడిపాడులో విడిది కేంద్రంలో బస ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో యవత అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు పలువురు ఈ పాదయాత్రలో పాల్గొనేందుకు తరలివస్తున్నారని తెలిపారు.

## కానిస్టేబుల్‌కు రిమాండ్

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కుమ్మరి శివయ్య అనే పిసిని రిమాండ్‌కు పంపినట్లు టూటౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుమ్మరి శివయ్య తన కూతురు మంచిస్థాన ప్యాకేజిలో ఉద్యోగం చేస్తుందని మీకు మంచి ఉద్యోగాలు ఇప్పిస్తానని బంధువులను, స్నేహితులను నమ్మబలికి చేశారు. ఈమేరకు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాలను అనుసరించిన సిఐ ప్రభాకర్‌రెడ్డి కేసు నమోదుచేసుకొని సమగ్ర విచారణ జరిపారు. కుమ్మరిసాయి నిరంజన్ అనే వ్యక్తిని మోసం చేశారని తెలిపారు. కోర్టుకు హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు అదేశించినట్లు తెలిపారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రొగ్రామ్‌లను అకస్మిక తనిఖీ

**బండిఆత్మకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండలంలోని బి కోడూరు సచివాలయం నందు నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రొగ్రామ్‌లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ అకస్మిక తనఖీచేశారు. ఇందులో భాగంగా ఎన్‌సిడిసిడి సర్వే యూఐపి ప్రొగ్రామ్, ఎఎన్‌ఎం హెల్త్ అఫ్ రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. ఎంపియూపి స్కూల్ నందు మధ్యాహ్నభోజన పథకం తనిఖీచేసి ఐరన్ మాత్రల గురించి వాకబు చేశారు. అంగన్‌వాడీ సెంటర్ నందు గర్భవతుల భోజనం, పిల్లల ఆరోగ్యస్థితి అడిగి తెలుసుకున్నారు. వంటశాల పరిసరాలను గమనించి వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మెడికల్ అఫీసర్ డా.భావన, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు ఆశాలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే పదవ తరగతి సైన్స్ పరీక్షలో ట్విస్టులే ట్విస్టు

**-విద్యార్థులు ఏమాత్రం అజాగ్రత్త వున్నా నష్టపోయే పరిస్థితి**

**- ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర పరీక్షల డైరెక్టరు -డిఇఓ**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం జరగనున్న సైన్స్ పరీక్షల్లో అనేక ట్విస్టులు ఏర్పడ్డాయి. విద్యార్థులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా నష్టపోవాలి స వస్తుందని అందుకు ఇన్విజిలేటర్లు డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లావిద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. సైన్స్ పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. రెండు అన్సర్ బుక్‌లెట్లు రాయడం మరిచిపోకుండా విద్యార్థులు గుర్తుచేసుకోవాలి. ప్రశ్నపత్రంలో 1 నుంచి 16 వరకు ఫిజికల్ సైన్స్, 17 నుంచి 33 వరకు న్యాచురల్‌సైన్స్ ప్రశ్నలు ఉంటాయి. సమయాన్ని వృదాచేసుకోకుండా ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలి. పరీక్ష సమయం 3.15 గంటలు పిఎస్‌లో రాయాల్సిన ప్రశ్నలు పిఎస్ జవాబు పత్రంలోనే ఎన్‌ఎస్‌లో రాయాల్సిన ప్రశ్నలు ఎన్‌ఎస్‌బుక్‌లెట్ పత్రంలోనే రాయాలి. బొమ్మలు చక్కగా గీసి ప్రాక్టీస్ చేస్తే విజయం సాధ్యమవుతుంది. పిఎస్‌లో మంచి మార్కులు సాదించడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. జవాబులు రాయడానికి విడివిడిగా ఓఎమ్మార్‌లో వున్న రెండు జవాబు పత్రాలు ఒకేసారి అందించనున్నారు. విద్యార్థులు, రెండు సబ్జెక్టులకు సమాధానాలు రాసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇన్విజిలెటర్లు పరీక్షకు ముందు గదిలోని విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కల్పించి కేటాయించిన జవాబు పత్రంలోనే సమాధానాలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలి. రెండిటిలోను కలిపి 35 మార్కులు వస్తే పాస్ అయినట్లు ఒకదాంట్లో తగ్గి మరో పరీక్షలో పెరిగినా మొత్తం మీద 35 మార్కులు రావాలి. 90 మార్కులు తెచ్చుకున్న వారుకూడ సమయపాలన పాటిస్తు రాస్తున్న ప్రశ్నను ఏపత్రంలో రాస్తున్నామో విద్యార్థులు జాగ్రత్తలు వహిస్తే నూటికి నూరు మార్కులు సాధించవచ్చని డిఇఓ అనురాధ పేర్కొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధలో ఉడిపి పీఠాధిపతి

**:-అభివృద్ధి పనుల పరిశీలన :-స్వాగతం పలికిన మంత్రాలయం పీఠాధిపతి**

మంత్రాలయం,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రసస్వామి దర్శనార్థమై ఉడిపి పెజావర్ మఠం పీఠాధిపతి శ్రీ విశ్వప్రసన్నతీర్థులు బుధవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనిప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా శ్రీమఠం అభివృద్ధి పనులను పరిశీలించారు.దాససాహిత్య మ్యూజియం,హరికథామృతసార మ్యూజియం,ముందుభాగంలోని కారిడార్‌ను పరిశీలించారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## ప్రేమ,త్యాగంకు ప్రతీక రంజాన్ పండుగ

**ఆలూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** ప్రేమ,త్యాగంకు ప్రతీక రంజాన్ పండుగ అని ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ అన్నారు. బుధవారం రాత్రి రంజాన్ మాసం సందర్బంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ ఇఫ్తార్ విందును అందించారు. ఈ సందర్బంగా ముస్లిం పెద్దలు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ విందులో మండల కోఆప్షన్ సభ్యులుభాషా,వైకాపానాయకులుశ్రీధర్,తేజ,రవికుమార్,కిషోర్,జీరాగౌడ్,శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

## లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

**ఆస్పరి,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** ఈ నెల 13న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రవేశిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రకు యువకులు అధికంగా వెళ్లి విజయవంతం చేద్దామని టిడిపి తాలుక మాజీ బాద్యులు వీరభద్రగౌడ్,వైకుంఠం మల్లికార్జున,మాజీ జడ్‌పిటిసి బొజ్జమ్మలు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో ఆంజనేయస్వామి రథోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెదేపా నాయకులు ఈరన్న స్వగృహంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 13న గురువారం డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలంలోని డి రంగాపురం నుండి ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తారన్నారు. ప్రతి వార్డు,గ్రామం నుంచి యువత అధిక సంఖ్యలో పాదయాత్రకు తరలిరావాలని కోరారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టడం తథ్యమని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,టిడిపి సీనియర్ తాలుక నాయకులు భీమప్పచౌదరి,అనిల్,నాయకులు రాము,నాగేంద్ర, తిక్కయ్య,ఉత్తయ్య,నాగార్జున తదితరులున్నారు.

## 'జగనన్న నువ్వే మా నమ్మకంకు ప్రజల్లో విశేష స్పందన-అంబటి'

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** గ్రామాల్లో నిర్వహిస్తున్న 'జగనన్న నువ్వే మా నమ్మకం' .. జగనే మా భవిష్యత్తు .. కార్యక్రమాలకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందని వైసీపీ కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. బుధవారం మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో బాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు ఇంటివద్దకే చేరవేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అందని ప్రజల వివరాలు నమోదు చేసుకొని, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు అంబటి చంద్రమోహన్‌రెడ్డి, జయరామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో బీరం బుల్స్ విజేతలు

**బేతంచెర్ల,ఏప్రిల్12,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా బుధవారం శేషారెడ్డి హైస్కూల్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో బీరం బుల్స్ విజేతలగా నిలిచాయి.తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వృషభరాజములు విజయం కోసం హోరాహోరీగా తలపడ్డాయి.నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి బీరం బుల్స్ మొదటి విజేతగా నిలిచి రూ.50వేలను,పాములపాడు మండలం గుమ్మల్లూరు గ్రామానికి చెందిన టి.పల్లవి బీఎస్‌ఆర్ బుల్స్ రెండవ స్థానంలో నిలిచి రూ.40వేలను,కడప జిల్లా నాగయపల్లెకు చెందిన చంద్ర విజయ్‌కుమార్‌రెడ్డి వృషభరాజములు మూడవ స్థానంలో నిలిచి రూ.30వేలను,అనంతపురం జిల్లా చలమకూరుకు చెందిన పుట్లూరు సుదర్శన్ వృషభరాజములు నాల్గవ స్థానంలో నిలిచి రూ.20వేలను,తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూలు జిల్లా రాయవరానికి చెందిన ఎం.రామచంద్రారెడ్డి వృషభరాజములు ఐదవ స్థానంలో నిలిచి రూ.15వేలను కైవసం చేసుకున్నాయి.ఈ నగదును వృషభరాజముల యజమానులకు బేతంచెర్ల రైతు సంఘం నాయకులు,బండలాగుడు పోటీల నిర్వాహకులు అందజేయడం జరిగింది.ఈ పోటీల్లో న్యాయనిర్ణేతగా అన్నారావు వ్యవహరించారు.అలాగే పట్టణ ప్రముఖులు బుగ్గన శ్రీధర్‌రెడ్డి,పలువురు

## శ్రీశైలం పాలకమండలి సమావేశం గఫ్...చుప్...?

**మీడియాకు మొహం చాటేసిన,పాలకమండలి,అధికారులు**



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్12,ప్రభాతవార్త :** శ్రీశైలం పాలకమండలి సమావేశంలో ఏమి జరిగింది...? గంటల కొద్ది సమావేశం అంతర్యం ఏమిటి...? సమావేశం జెండా,అజేండా అంశాలపై రహస్యమా....?అదికారులకు,పాలకమండలి నడుమ రసబసా జరిగినట్లేనా...? ఉప్పు,నిప్పు అంతర్మదనంలోని సారాంశాలు అంతా గఫ్ చుప్...? బుధువారంనాడు శ్రీశైలందేవస్థానం పాలకమండలి సమావేశం జరుగుతున్నట్లు దేవస్థానం చరవాణి వాట్స్ ఫ్ గ్రూప్‌లో మీడియాకు తెలియపరచడం జరిగింది.సమావేశ అనంతరం మీడియాకు వివరాలు వెల్లడించడం జరుగుతుందని తెలిపారు.సమావేశం అయితే అదికారులు,పాలకమండలి ఇరువురు గంటల కొద్ది సమావేశం సాగదీశారు.లోపల దేవస్థానం అబివృద్ధిపై చర్చాసాగిందా...? లేక సొంత అజేండాపై చర్చాసాగిందా...? అనేది లొగుట్టు పెరుమాళ్లకేరుకా అన్నట్లు వివారాలు మాత్రం మీడియాకు వేల్లడిచేయకుండానే ఏవరి దారి వారిదేనన్నట్లుగా ఆదికారులు,పాలకమండలి ఎడమొహం,పేడమొహం అన్నట్లుగా బయటకు వచ్చేసారు.సమావేశ భవనం బయట చైర్మన్‌తో కొందరు సభ్యులు,మరికొ ఒదరు సభ్యులు గుంపుగా కూడి చర్చించుకొవడం గమనార్హం.ఇకేంముంది పాత్రికేయుల సమావేశం అనే మాటకు మొహం చాటేసినట్లుగానే...? ఒకరిమీద ఒకరు చెప్పుకుంటూ మీడియాతోనే మాట్లడకుండా చిన్నగా వాహనాల్లో జారుకున్నారు.వివారాలు వెల్లడిపరచనంత లోగుట్టు మంత్రం ఏమిజరిగిందన్నది ఆ శ్రీశైల మల్లనే బట్టబయలు చేయాల్సి ఉంది.

## వనితకు భరోసా - మహిళా సమ్మాన్



**నందికొట్కూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** వనితకు భరోసా కల్పించేందుకు తపాల శాఖలో ప్రత్యేకంగా మహిళలను పెట్టుబడిలో భాగస్వామ్యాన్ని చేయడానికి ఆర్థికంగా మహిళలను బలోపితం చేయడానికి చిన్న మొత్తాలు పొదుపు పథకం క్రింద పోస్టాఫీసులో కేంద్ర ప్రభుత్వం మహిళా సమ్మాన్ పథకాన్ని ప్రారంభించిందని నంద్యాల జిల్లా పోస్టల్ సూపరిన్‌డెంట్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రధాన పోస్టాపీసును ఆయన పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు ఈ సమ్మాన్ పథకం కేవలం మహిళలకు మాత్రమేనని వారు మాత్రమే డిపాజిట్ చేయడానికి వీలు ఉంటుందన్నారు. మహిళలు తక్కువ సమయంలో ఎక్కువ రాబడి పొందేలా వడ్డీ అంధిస్తామన్నారు. ఈ పథకం ఖాతా తెరవడానికి కనీసం వెయ్యి రూపాయిలు నుండి గరిష్టంగా రూ.2లక్షల వరకు పెట్టుబడి( డిపాజిట్) పెట్టుకోవచ్చు అని తెలిపారు. మహిళ ఒక ఖాతాను ప్రారంభించిన మూడు మాసాల తర్వాత మళ్ళీ ఖాతా ప్రారంభించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. మహిళ సమ్మాన్ బచాత్ పత్ర యువజన పథకం ఓ స్వల్పకాలిక పథకమన్నారు. రెండు సంవత్సరాల పాటు పెట్టుబడి(డిపాజిట్) కొనసాగించ వచ్చునన్నారు. ఇందులో వార్షిక ప్రాతిపదికన పెట్టిన డిపాజిట్‌కు 7.5 శాతం వడ్డీ వస్తుందన్నారు. ఈ పథకంలో చేరడానికి మహిళలకు ఎలాంటి వయోపరిమితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఏడు మంది మహిళలకు ఖాతా పాసు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోష్టు మాస్టర్ సాయికుమార్, రూపేస్, ఐ.పి.ఓ. రఘు తదితరులు పాల్గొన్నారు.

## మన ముఖ్యమంత్రి మళ్లి వస్తే రెటింపు పథకాలు అమలు-కాటసాని



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నాడని పేద,మద్య ఓబిసి అనే తేడా లేకుండా అందరికి సంక్షేమ పలాలు అందిస్తున్నారు అయననుమనందరము తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటే ఇంత కంటే రెట్టింపు పథకాలు మనందరి ఇళ్లకు చేరుతాయని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. బుదవారము కోవెలకుంట్ల పట్టణంలోని రెండవ సచివాయ పరిదిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించారు. ముందుగా స్థానిక పాండు రంగస్వామి దేవాలయలం యంయల్ఎ పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి,సపత్గఇరి నాగేశ్వరరెడ్డి ,కర్ర హర్శ్యవర్దనరెడ్డి, కర్రగిరిజమ్మ, దాదు రామసుబ్బారెడ్డి యత్తపు చంద్రశక్రరెడ్డి, జెడ్పిటిసి సభ్యులు వెంకటలక్ష్మమ్మ, యంపిడిఓ మహ్మద్‌దౌలా, తహశీలుదారు పుష్పకుమారి, ఈఓపిర్డి రాదిక వెలుగు ఎపియం గురుస్వామి ఉపాది పథము అదికారి జయబారత్‌రెడ్డి,చిక్కేపల్లె ప్రసాదరెడ్డి మాజీ మార్కెట్ యాడు చైర్మన్ బివినాగార్జునరెడ్డి,ఈఓ బాలాంజనేయులు,యన్‌జిఓ సంఘం రాష్ట్ర మాజీ ఉపాద్యాక్షులు గువ్వలరామకృష్ణారెడ్డి అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగాయంయల్ఎ సచివాయల పరిదిలోని గృహ యజమానులరు జగన్నన చేస్తున్న వివిద పథకాల గురించి వివరించారు. అలాగే జగనన్న మీరే మా భవిషత్తు స్టీక ర్లను ప్రజలకు అందించారు. ముఖ్యంగా మన ముఖ్యమంత్రి అందరి వాడని చెప్పారు. జగనన్న పాలనలో ఎవరు మాకు సహయము అందలేదు అనే సమస్య ఇంత వరకు రాలేదని అందుకే అయనను మనందరము కలిసి మళ్లి ముఖ్యమంత్రిగా చేసకుంటేనే మనందరికి భవిషత్తు ఉంటుందని చెప్పారు. పేద, మద్యతరగతి, ఓబిసి అనే తేడా లేకుండా అందరికి మన ప్రభుత్వం సంక్షేమ పలాలు అందిస్తున్నదని చెప్పారు. అయితే ప్రతిపక్షాలు దీనిని ఓర్వ లేక తప్పుదు ప్రచారము చేస్తున్నాయని చెప్పారు. 2024లో వారికి దుఖాణం మూత వేసుకుంటూరని జోష్యము చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లలకు మోములో చిరునవ్వు చూడాలనే తలంపుతో మూడవ సారి కూడా అసరా డబ్బులను వారి వారి ఖాతాల్లో జమ చేయడము జరిగిందని చెప్పారు.రైతులు పంటలు నష్టపోతే ఏ సీజన్‌లో నష్టం వాటిల్లితే అదే సీజన్‌లో వారికి పరిహారము అందించిన ఘనత మన ముఖ్యమంత్రిదే అన్నారు.

## భూ వివాదంలో ఇరువర్గాలపై కేసులు

**బండిఆత్మకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండలంలోని ఈర్నపాడు గ్రామంలో చెలరేగిన భూ వివాదంపై ఇరువర్గాలపై కేసులు నమోదుచేశారు. వివరాల్లోకి వెళ్లితే మంగళవారం నాడు ఈర్నపాడు గ్రామంలో పొలం తగాదాలతో సోముల వీరారెడ్డి కుటుంబం నంద్యాల పట్టణానికి చెందిన అబ్దుల్ రహీం కుటుంబం ఇరువర్గాల మద్య ఘర్షణ జరిగింది. ఈఘర్షణలో అబ్దుల్ రహిమాన్ కుటుంబానికి సపోర్టుగా ఉన్న ఈర్నపాడు గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి, నాగేంద్రకు ఈఘర్షణలో గాయాలు అయ్యాయి. వీరు ఇరువులు నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సర్వేనం. 679/1 4.16 ఎకరాల భూమిని 1986లో ఆర్మీలో పనిచేస్తున్న అబ్దుల్ రహీంకు భూమిని కేటాయించడం జరిగింది. అదే భూమిని సోముల వీరారెడ్డి అక్రమంగా పొలం సాగుచేస్తున్నారని అబ్దుల్ రహీం కుటుంబం పొలం వద్దకు వెళ్లడంతో ఘర్షణ చోటుచేసుకుంది. ఎస్ఐ బాబు తెలిపిన వివరాల మేరకు భూమి వివాదంలో ఇరువర్గాలకు చెందిన 20 మందిపై కేసు నమోదుచేశామని ఎస్ఐ తెలిపారు.

## శ్రీశైలం రేంజ్ పరిధిలో చిరుతపులి మృత దేహం లభ్యం





**ఆత్మకూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** శ్రీశైలం రేంజ్ పరిధిలో పెచ్చెయరవు తూర్పు బీట్ దయ్యాలమడుగు వద్ద మృతి చెందిన చిరుతపులి మృతదేహం లభ్యమైనట్లుగా ఫారెస్టు అధికారులు తెలిపారు. బుధవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు ప్రొటెక్షన్ వాచర్స్ గస్తీ తిరుగుచుండగా చిరుతపులి మృతదేహం కనపడడంతో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అంధించారు. డిప్యూటి డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ ఆత్మకూరు వారి సూచనల మేరకు ఎన్‌టిసిఎ న్యూ ఢిల్లీ నిభంధనల ప్రకారం కమిటీ నియామక కొరకు నివేదికను పంపారు. అనంతరం చిరుతపులి మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించారు. కమిటీ సభ్యుల సమక్షంలో చిరుతపులికి పోష్టుమార్టన్ చేసి అనంతరం మృతదేహాన్ని ఖననం చేశారు. మృతి చెందిన చిరుతపులి శరీరంపై ఎలాంటి గాయాలు కానీ బుల్లెట్స్‌గాయాలు కాని లేవని, పులి అవయవాలు అన్ని అలానే ఉన్నాయని అధికారులు తెలిపారు. చిరుతపులి శాంపిల్స్ ను సిసిఎంబి మరిఉ ఎన్‌టిసిఎ చే సూచించబడిన ల్యాబ్‌క్ పంపినట్లుగా వారు తెలిపారు.

## కోడుమూరు నుంచి పదవులు పొందిన నేతలు ఏమి చేశారు..?



**కోడుమూరు, ఏప్రిల్ 12, ప్రభావార్త :** కోడుమూరు నుంచి ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సుధీర్ఘ కాలంగా ఎమ్మెల్యేలుగా పదవులు పొందిన వారంతా కోడుమూరుకు ఏమి చేశారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ప్రశ్నించారు. కోడుమూరులో బుధవారం 145వ రోజు గడప గడపకు వైస్సార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి గత నాల్గేళ్లుగా వైకాపా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో పదవులు అలంకిరించిన నేతలు అభివృద్ధిని మరిచారని, తాను కోడుమూరులో ప్రాతినిధ్యం వహించిన రోజు నుంచి ఇప్పటి వరకు 12 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానన్నారు. అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాల్గేళ్లుగా రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని దేశంలో ఎక్కడా కూడా అమలు కానీ సంక్షేమ పథకాలు ఇక్కడ జరగడం ఒక్క జగనన్నకే సాధ్యమైందన్నారు. జగనన్న పథకాలతో ప్రజలంతా తమ పార్టీపైనే ఆకర్షితులవుతున్నారన్నారు. అంతేగాక ఇది వరకు ఇక్కడ నుంచి ఎమ్మెల్యేలు అయిన వారంతా ఏనాడు ప్రజల ఇళ్లకు వెళ్లిన దాఖలాలు లేవన్నారు. తానే ఇప్పటి వరకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో తరుచూ తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నానన్నారు. ఇక్కడ నేతలకు గత 70 ఏళ్ల నుంచి సాధ్యం కాని పనులు తాను చేసి చూపించాని అన్నారు. గోరంట్ల నుంచి కొత్తపల్లి గ్రామం వరకు హంద్రీ మార్గాన కాజ్‌వే లేక ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడిన వాటిని గుర్తు చేశారు. అంతే గాక త్వరలోనే గాజులదిన్నే ప్రాజెక్టు నుంచి కోడుమూరు ప్రజలకు శాస్వత మంచి నీటిని పైపులైను ద్వారా తీసుకవచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ ఏడాదిలోనే కోడుమూరులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆకర్షణకు కోసం తెలుగు దేశం పార్టీ నేతలు పాదయాత్రలు, ఆందోళనలు ఎన్ని చేసినా మళ్లీ రాష్ట్రంలో వైకాపానే అధికారం చేపట్టి రెండో సారి జగనన్నే ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితోనే తాను కూడా వచ్చే ఎన్నికల్లో తానే పోటీ చేస్తున్నానని, వైకాపా పార్టీపై ప్రజలు చూపిస్తున్న ఆదరణలతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అద్దుల రాజశేఖర్‌రెడ్డి, లాయర్ ప్రభాకర్, అద్దుగుల ప్రతాపరెడ్డి, కర్ణ, బలారాం ,ఏకాంబరం, వెంకటేశ్వర్లు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు: ఆదోని డిఎస్పీ..

**- ఇరు వర్గాలు ఘర్షణకు పాల్పడిన ప్రాంతాన్ని సందర్శించిన డిఎస్పీ..- గ్రామ కంఠం స్థలంలో నివాసాలపై విచారణ చేయాలని ఎంఆర్‌వోకు సిఫారస్సు..-అల్లర్లకు పాల్పడిన వారిపై కేసు నమోదు..**



**కోసిగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మేజరు పంచాయతీ కోసిగిలోని కడపాలెం వీధికి సంబందించి వంక పక్కన ఉన్న పాత మారెమ్మ గుడి స్థలంలో నివాసం ఏర్పరచుకోవడానికి పునాది తీస్తుండగా కొందరు అడ్డుపడడంతో ఇరు వర్గాలు ఘర్షణలకు దిగి పరస్పరం దాడులకు పాల్పడ్డారు..అప్పటికి కోసిగి పోలీసులు అప్రమత్తమై ఇరు వర్గాలను చెల్లాచెదురు చేసి ఘర్షణను సద్దుమణిగించారు.. కాగా ఈ ఘర్షణకు సంబందించి ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్ బుధవారం కోసిగిలోని కడపాలెం వీధిని సందర్శించారు.. తహశీల్దార్ రుద్రగౌడ్, సీఐ ఎరిసావలి, ఎస్ఐ రాజారెడ్డిలతో కలసి డిఎస్పీ వినోద్‌కుమార్ సంఘటన స్థలంలో పర్యటించారు..పరిస్థితిని సమీక్షించి పాత మారెమ్మ గుడి ప్రాంత స్థలం విషయాన్ని తహశీల్దార్‌తో చర్చించారు.. అంతేకాక ఏ సర్వే నెంబరులో ఇది ఉందని సర్వేయర్‌తో అడిగి తెలుసుకున్నారు.. ఏదైన సమస్య వస్తే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.. అక్కడికి ఎంపీపీ లవకుశ ఈరన్న, సీనియర్ నాయకులు మాణిక్యరాజులను పిలిపించి ఘర్షణకు కారణం ఏమిటని వారిద్దరిని అడిగి తెలుసుకున్నారు.. గ్రామ కంఠం పరిధిలో ఉన్న స్థలంలో పనులు చేసుకోవాలంటే పంచాయతీ కార్యదర్శితో అనుమతి తీసుకోవాలని, అలా చేయకుండా స్వంతంగా ఈ పంచాయతీ స్థలం మారెమ్మ గుడి ప్రాంతంలో ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నించి గొడవలకు దారి తీసిన వీరరెడ్డి, మరి కొందరిపై కేసులు నమోదు చేస్తామన్నారు.. పాత మారెమ్మ గుడి స్థలంలో ఇళ్లను నిర్మించుకున్న వారికి నోటీసులు జారీ చేయాలని, ఇక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించరాదని రెవిన్యూ అధికారులకు సూచించారు..అక్కడికి గుంపులుగా వచ్చిన వారిని హెచ్చరించారు.. గొడవలు సృష్టిస్తే చర్యలుంటాయని అందరిపైన కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని ఇరు వర్గాల వారిని డిఎస్పీ హెచ్చరించారు..

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు:-

శాంతియుతంగా ఉంటున్న ప్రాంతంలో శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు..స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.. గ్రామకంఠంలో ఉంటున్న స్థలంను ఎవ్వరు కూడా ఆక్రమించుకోరాదని, అలా చేస్తే తహశీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు..ఈ ఘర్షణకు కారకులైన వీరారెడ్డితో మరో ఏడు మందిపై కేసు నమోదు చేసామన్నారు..గ్రామ పెద్దలైన ఎంపీపీ లవకుశ ఈరన్న, మాణిక్యరాజులతో చర్చించి మారెమ్మ గుడి ప్రాంతంలో ఏలాంటి కట్టడాలను నిర్మించుకోకుండా చూసుకోవాలన్నారు.. ఈ సమావేశంలో సీఐ ఎరిసావలి, ఎస్ఐ రాజారెడ్డి, పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు..

## 30మంది భాజపా కార్యకర్తలు తెదేపాలో చేరిక



**నంద్యాల విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం 37వ వార్డు నందమూరినగర్‌కు చెందిన భారతీయ జనతాపార్టీ (భాజపా) కార్యకర్తలు బుధవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. భాజపా కార్యకర్తలు లక్ష్మీనారాయణ, రవికుమార్, శివ, రాము, శేఖర్, నాగేశ్వరరావు, ఇడ్లి శివ, రాముడు, సురేష్‌బాబుతో పాటు 30మందికి భూమా బ్రహ్మానందరెడ్డి తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధానాల పట్ల అనేక మంది ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయఢంకా మోగిస్తుందన్నారు. నవరత్నాలు అంటూ మోసగిస్తున్న వైకాపా ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని మోసిగించారని, ప్రజలకు రూపాయి ఇచ్చి వంద రూపాయలు దోచుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సమాయత్తం కావాలని ఇందుకోసం ఇప్పటి నుండే నాయకులు, కార్యకర్తలు సన్నద్ధులై తెదేపా విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో 37,29వవార్డు ఇంచార్జులు మంజుల వెంకటస్వామి, మంజుల సుబ్బరాయుడు, అక్బర్, సలాంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులపై అకస్మిక తనిఖీ

**-పనుల నాణ్యతపై అగ్రహం వ్యక్తం చేసిన డిఇఓ**



**నంద్యాల విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జిల్లాలో విద్యాప్రమాణాలు పెంపుకు ప్రతిఒక్క ఉపాధ్యాయుడు కృషిచేయాల్సిన అవసరం ఉందని విద్యాశాఖ చీఫ్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాలు పాటిస్తు ప్రతిఒక్క టీచరు నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని నాడు నేడు పనుల్లో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని నంద్యాల విద్యాశాఖాధికారి ఎం అనురాధ పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని ఆళ్లగడ్డ మండలంలో కోటకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలో అకస్మికంగా తనిఖీలు చేశారు. ఆగ్రామాల్లో నాడు నేడు పనుల కింద ఫేస్-2 కింద మంజూరైన పనులు ఇంతవరకు ప్రారంభించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల నాణ్యతలో ఎలాంటి తేడాలు వచ్చినా క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. పనులలో నాణ్యతతో చూడాలని ప్రధానోపాధ్యాయులను, అంగన్‌వాడీ టీచర్లను ఆమె ఆదేశించారు. కోటకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 3, 9 తరగతుల విద్యార్థుల విద్యాప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థిచే నల్లబల్లపై రాయించారు. ఉపాధ్యాయులు విద్యాబోధనపట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల యొక్క నోట్‌బుక్స్, వర్కుబుక్కులను లెసన్‌ప్లాన్‌లను పరిశీలించారు. పాఠశాల సిబ్బందిని సమావేశపరిచి విద్యాప్రమాణాల పెంపుకు కృషిచేయాలని ఆమె ఆదేశించారు. మధ్యాహ్నభోజనంలో జగనన్న గోరుముద్ద పథకం తనిఖీచేసి ఆమె రుచిచూశారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం అందజేయాలని రాగిజావను, చిక్కిలను, గుడ్లను సకాలంలో అందించాలని ఏమాత్రం తేడాలు వచ్చినా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సమావేశంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## "జగనన్నే మా భవిష్యత్తు" - ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు అర్బన్ 29వ వార్డు శరీన్ నగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని స్వయంగా ఇళ్లను సందర్శించి వారితో కాసేపు మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తు ఆ సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి ఏవేవి వస్తున్నాయో తెలుసుకుంటూ ముందుకు సాగారు. వచ్చే ఎన్నికల్లో కూడ జగనన్నకు మీ సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. అనంతరం వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను అతికించి ఎమ్మెల్యే ముందుకెళ్లారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్‌రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంటు యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, వైసీపీ నాయకులు తిరుమలేష్ గౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



**పత్తికొండ, ఏప్రిల్12,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో 3,4 సచివాలయాల పరిధిలోని శ్రీరాములపేట,కల్లుపెంట వీధుల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని పత్తికొండ ఎంపిపి నారాయణదాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత ప్రభుత్వ పాలన ప్రస్తుత ప్రభుత్వ పాలనలో తేడాను ఆమె ప్రజలకు వివరించారు.జగనన్న మళ్లీ అధికారంలోకి వస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత మంది పేదలకు అందుతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కారం నాగరాజు,వైసీపీ నాయకులు,గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెబ్ ఎస్ఐ పై దాడి

**పత్తికొండ, ఏప్రిల్12,ప్రభాతవార్త:** పత్తికొండ మండలం బుగ్గ తండా గ్రామంలో నాటుసారా కాస్తున్నరన్నా సమాచారంతో విజయవాడ స్పెషల్ పార్టీ సెబ్ ఎస్ఐ ఓబులేసు,కానిస్టేబుల్,హోంగార్డు పై నాటుసారా నిర్వాహకులు దాడి చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది.వివరాల మేరకు వైఎస్సార్‌సీ పార్టీకి చెందిన ఉపసర్పంచ్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు అధికార పార్టీ అండదండలతో సెబ్ డిపార్ట్‌మెంట్ అధికారుల పై దాడులకు పాల్పడుతున్నారు.అధికార పార్టీ ఉపసర్పంచ్‌తోపాటు ఆరు కుటుంబాలు సెబ్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఐడెంటీ కార్డు చూపించినా దారుణంగా దాడి చేయడం పోలీసులను లెక్కచేయకుండా అధికార పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.పోలీసులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎవరు కల్పిస్తారన్నారు.అధికార పార్టీ అండదండలు చూసుకోని రోజు రోజుకు దాడులు,దౌర్జన్యాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అ క్రమ మద్యాన్ని,నాటుసారాను నిషేధించామని చెబుతున్నప్పటికి అధికార పార్టీకి చెందిన వారే నాటుసారా తయారుచేసి విక్రయాలకు పాల్పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని దశల వారిగా నిషేధిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ అధినేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని కాని అది ఆచరణలో మాత్రం అమలుకావడంలేదని ప్రజలు అంటున్నారు.నాటుసారా,అక్రమ మద్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది.అయితే ఈ శాఖ అధికారులు నాటుసారా తయారీ కేం ద్రాల పై దాడి చేస్తే వాటి నిర్వాహకులు మాత్రం అధికార పార్టీ నాయకుల అండదండలతో సెబ్ పోలీసులపైనే దాడులు చేస్తున్నారని ఆ శాఖ అధికారులే వాపోతున్నారు.ఇలా దాడులు చేస్తే అక్రమ మద్యాన్ని,నాటుసారా తయారీని ఎలా అరికట్టాలని ఆ శాఖ అధికారులు వాపోతున్నారు.ఇదిలా ఉండగా స్పెషల్ పార్టీ పోలీసుల పై దాడులకు పాల్పడిన వారి పై సెబ్ పోలీసుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.స్థానిక సీఐ దాడిచేసిన వారిని అదుపులోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఇంజనీర్ల నిర్లక్ష్యం.....

**- పిల్లర్లు లేకుండా గదులను నిర్మించిన వైనం**



**ఆదోనిటౌన్, ఏప్రిల్12, ప్రభాతవార్త ;** ఇంజనీర్ల నిర్లక్ష్యంతో స్థానిక నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పిల్లర్లు వేయకుండా పై అంతస్తుపై సాధారణంగా అదనపు గదులు నిర్మించారు. ఈ మేరకు కర్నూలు నుంచి వచ్చిన స్ట్రక్చర్ ఇంజనీర్ పైకప్పు కోసం వేస్తే నిలబడుతుందా అనే కారణాలపై అదనపు గదులను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశ్యంతో నాడు-నేడు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా అదనపు గదుల కోసం నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు నిధులు కూడా మంజూరు చేశారు. దీంతో ఇంజనీర్లకు, హెచ్ఎంలకు ఈ బాధ్యతలు ఇచ్చారు. అయితే ఇంజనీర్లు మాత్రం నిర్లక్ష్యంగా రెండవ అంతస్థుపై అదనపు గదుల నిర్మాణం చేశారు. అందులో కింద నుంచి వచ్చిన పిల్లర్‌లకు జాయింట్ చేయకుండా సాధారణంగా గోడలు కట్టి చేతులు దులుపుకున్నారు. కర్నూలు నుంచి వచ్చిన ఇంజనీర్లు పిల్లర్ లేకుండా సాధారణంగా గోడలు కడితే పైకప్పు వేస్తే నిలబడదన్నారు. అయితే పైకప్పు వేయాలా గుడిసె మాదిరిగా చేస్తే బాగుంటుందని పరిశీలిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాన్ని ఇంజనీర్ల నిర్లక్ష్యంతో కార్యక్రమాన్ని తుంగలో తొక్కుతున్నారని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అలాగే షెడ్లు నిర్మిస్తామని చెబుతున్నట్లు తెలిసింది. షెడ్లు నిర్మిస్తే ఎండకు విద్యార్థులు తట్టుకోలేక పోతారని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇంజనీర్లకు ఇంత అవగాహన లేకపోతే ఎలాగని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇంజనీర్లు తగిన ఆలోచన చేసి అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేలు జోలేపట్టుకొని జగనన్న భజన చేస్తు ఇంటికి స్టిక్కర్లు వేసేస్థాయికి వచ్చారు

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** వైసీపీప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి పన్నుల పేరుతో బాదుడే తప్పా పేద ప్రజల బాధ్యత వైసీపీ ప్రభుత్వానికి పట్టడం లేదని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. టిడిపి అదిష్టానం పిలుపుమేరకు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలో 38వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు జోలే పట్టుకొని జగనన్న భజన చేస్తు ఇంటికి స్టిక్కర్లు వేస్తున్నారని మా నమ్మకం జగనన్న కాదని మా నరకం జగనన్న అని ప్రజలు చెబుతున్నారని వారు ఎద్దేవా చేశారు. నంద్యాల్లో తాగునీటి కష్టాలు కూడ తీర్చలేని ఈ ఎమ్మెల్యే మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. జగనన్న పాలన నరకమని శిల్పా రవి సండే ఎమ్మెల్యే అని ప్రజల డిసైడ్ అయ్యారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, సూరి, దినేష్, రామిరెడ్డి, కౌన్సిలర్లు మాబువలి, జైనాబి, శ్రీదేవి, వార్డు ఇంచార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఉషా సిరిచరణ్



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్09,ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను బుదువారంనాడు ఏపి మహిళ అబివృద్ధి,చిన్నపిల్లల సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషా సిరిచరన్ కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు.ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద సహాయ కార్యనిర్వహణాధికారులు,మోహన్,హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు.తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.